షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448


# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1  సంచిక : 258  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  మంగళవారం 30 జూలై 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 258 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 30 july 2024 PAGES : 8 PRICE : 5/-








## ఢిల్లీలో వరదల వల్ల విద్యార్థుల మృతి... సీజేఐకి సివిల్స్ విద్యార్థి లేఖ

- ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ చదవడం తమ హక్కు అని లేఖ
- నీటి ఎద్దడి, వరదల కారణంగా విద్యార్థుల భద్రతకు ముప్పు పొంచి ఉందని ఆందోళన
- ముగ్గురు విద్యార్థుల మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



## మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌పై సీబీఐ చార్జిషీట్

- మద్యం కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సీఎం జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 25న పొడిగించిన విషయం తెలిసిందే.
- ఆగస్టు 8న కేసు విచారణ
- తిహార్ జైలు నుంచి కేజ్రీవాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు.





# జర్నలిస్టులకు ఇళ్లు నిర్మించి ఇస్తాం


- ఇళ్ల స్థలాల పంపిణీపై సీఎం కీలక నిర్ణయం
- ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇవ్వాలి
- "గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించాం
- ఇళ్ల నిర్మాణమనేది ప్రభుత్వానికి హై ప్రయార్టీగా ఉంటుందని సీఎం చంద్రబాబు స్పష్టం
- మా ప్రభుత్వంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఒక్క హౌసింగ్ శాఖలోనే రూ. 10 వేల కోట్ల మేర నష్టం వాటిల్లింది.

**అమరావతి**

గ్రామాల్లో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల హామీని నెరవేరుస్తూ గృహ నిర్మాణ శాఖ రివ్యూలో చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు హౌసింగ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు, - మిగతా3లో

# త్వరలో రాజముద్రతో పాసు పుస్తకాలు

- రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు
- కొత్త పాస్ బుక్ పై క్యూఆర్ కోడ్ ను కూడా పొందుపరిచారు
- క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే పట్టాదారు పేరిట ఉన్న ఆస్తుల వివరాలన్నీ స్క్రీన్ పై ప్రత్యక్షమవుతాయి
- ఆ ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో ఆ వివరాలతో కూడిన మ్యాప్ కూడా వచ్చేలా ఏర్పాటు
- పట్టాదార్ పాస్ పుస్తకాలపై రాజముద్ర తప్పనిసరిగా ఉండేలా చూడాలి
- పార్టీల రంగులు, నేతల ఫొటోలు ఉండకూడదు



**అమరావతి**

ఏపీలో త్వరలోనే ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వనున్నారు. గత ప్రభుత్వం భూయజమానులకు ఇచ్చే పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్ ఫొటో కోసం కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేసిందని విపక్షాలు ఆరోపిస్తుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో, కేవలం రాజముద్రతో కూడిన కొత్త పాస్ బుక్ లు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కాగా, రాజముద్రతో కూడిన కొత్త పాస్ పుస్తకాన్ని అధికారులు సీఎం చంద్రబాబుకు చూపించారు. కొత్త పాస్ బుక్ పై క్యూఆర్ కోడ్ ను కూడా పొందుపరిచారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే పట్టాదారు పేరిట ఉన్న ఆస్తుల వివరాలన్నీ స్క్రీన్ పై ప్రత్యక్షమవుతాయి. అంతేకాదు, ఆ ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో ఆ వివరాలతో కూడిన మ్యాప్ కూడా వచ్చేలా ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు ఇవాళ రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టాదార్ పాస్ పుస్తకాల ప్రస్తావన వచ్చింది. పట్టాదార్ పాస్ పుస్తకాలపై రాజముద్ర - మిగతా3లో



## స్వలింగ వివాహాలపై నిషేధం విధించాలి

- ఐదు రాష్ట్రాల ఖాప్ పంచాయతీ డిమాండ్
- హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన 300 మంది పెద్ద మనుషుల తీర్మానం
- స్వలింగ సంభోగాన్ని జంతువులు కూడా ఇష్టపడవు
- అలాంటిది మనుషుల్లో స్వలింగ వివాహాలు దారుణం



# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు గడువు పెంపు

- గత ఏడాది కంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు
- సభ్యత్వ నమోదుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు
- సభ్యత్వ నమోదు సమయంలో కొన్ని సాంకేతిక సమస్యలు
- జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సభ్యత్వ నమోదు గడువును మరో వారం రోజుల పాటు పెంచుతూ నిర్ణయం



**అమరావతి**

జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు గడువును పొడిగించినట్లు పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. మరో వారం రోజులపాటు సభ్యత్వ నమోదు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. గత ఏడాది కంటే ఎక్కువగా రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేసినట్లు ప్రకటించారు. సభ్యత్వ నమోదుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని వ్యాఖ్యానించారు. జనసేన పార్టీ మంగళగిరిలోని - మిగతా3లో



## అకడమిక్ క్యాలెండర్ విడుదల

- ఆగస్టులో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలకు మంత్రి లోకేశ్ ఆదేశాలు
- కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్

**అమరావతి**

విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్ 'అకడమిక్ క్యాలెండర్'ను విడుదల చేశారు. రాజకీయాలకు అతీతంగా పాఠశాల విద్య అకడమిక్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. నాయకుల బొమ్మలు, పార్టీల రంగులు లేకుండా రూపకల్పన చేశారు. కాగా ఆగస్టులో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఎన్నికలకు మంత్రి లోకేశ్ ఆదేశాలు ఇచ్చారు. కస్తూరిబా - మిగతా3లో

# ఏపీ అంటే కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్యం?

- ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వరద పరిస్థితులు
- మీ నీతి ఆయోగ్ సమావేశం ఇంకా ముగియలేదా సీఎం గారూ అంటూ షర్మిల విమర్శలు
- బీహార్ లో వరదలు వస్తే కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు సాయం చేసింది
- మరి ఏపీకి ఎందుకు ఇవ్వదు?
- మీ శరీరంలో అణువణువు పిరికితనమే...
- అసెంబ్లీకి వెళ్లి పోరాడడం మీకు చేతకాదు: జగన్ పై షర్మిల ఫైర్
- ఘాటైన విమర్శలతో రిప్లయ్ ఇచ్చిన షర్మిల
- అందుకే మిమ్మల్ని అద్దంలో చూసుకోమని చెప్పింది అంటూ వ్యాఖ్యలు
- జగన్ అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు అని పునరుద్ఘాటన
- మీకు మీడియా పాయింటే ఎక్కువ అంటూ వ్యంగ్యం

**అమరావతి**

గత మూడు వారాలుగా ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఏజెన్సీ ప్రాంతాలు, కోస్తా ప్రాంతాల్లో వర్షాలు, వరదలు సంభవించి రైతులు ఆర్తనాదాలు పెడుతుంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పల్లెలు, పంటలు నీటమునిగి... చూస్తేనే కన్నీళ్లు తెప్పిస్తున్నాయని - మిగతా3లో

# త్వరలో రాజముద్రతో పాసు పుస్తకాలు

-మొదటిపేజీ తరువాయి


తప్పనిసరిగా ఉండేలా చూడాలని సీఎం చంద్రబాబు అధికారుల ఆదేశించారు. పార్టీల రంగులు, నేతల ఫొటోలు ఉండకూడదని స్పష్టం చేశారు. అధికారులు చూపించిన కొత్త పాస్ పుస్తకాన్ని పరిశీలించిన చంద్రబాబు... పలు సూచనలు చేశారు. రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్లపై ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు.

**త్వరలో రాజముద్రతో పాసు పుస్తకాలు**

త్వరలో రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ప్రజల పాసు పుస్తకాలపై మాజీ సీఎం జగన్ తన బొమ్మల కోసం రూ.15 కోట్లు ఖర్చుచేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు, ప్రజల కోరిక మేరకు రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజముద్రతో ఉన్న పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అధికారులు చూపించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు. రీ సర్వే పేరుతో పొలాల సర్వేకి వైసీపీ ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు ఉండాలన్న నాటి సీఎం జగన్ కోరిక తీర్చుకునేందుకు రూ.650 కోట్లు ఖర్చు చేశారు.

**జగన్ బొమ్మల వల్ల రూ.700 కోట్ల వృథా..!!**

కేంద్రం చెప్పిన రీ సర్వేలో ఎక్కడా రాళ్లు పాతమని చెప్పకపోయినా తన బొమ్మల కోసం జగన్ గ్రానైట్ రాళ్లు సిద్ధం చేశారు. మాజీ సీఎం బొమ్మ ఉన్న 77 లక్షల గ్రానైట్ రాళ్లను ఏం చేయాలనే విషయంపై ప్రభుత్వ కసరత్తు చేస్తోంది. ఆ రాళ్లపై బొమ్మలు చెరపడానికి మరో రూ.15 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తాత్కాలిక అంచనా వేశారు. జగన్ బొమ్మల పిచ్చి వల్ల మొత్తంగా రూ.700 కోట్ల వరకు ప్రజా సొమ్ము వృథా అవుతుందని గుర్తించారు. ఆ గ్రానైట్ రాళ్లను ఎలా ఉపయోగించుకోవచ్చు.. వాటితో ఏం చేయాలో చూడమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.



**రూట్ మ్యాప్ సిద్ధం..!!**

జిల్లాల వారీగా ఏ మేరకు భూములు అక్రమంగా అన్యాక్రాంతం అయ్యాయో లెక్కలు తీయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, %జజూూా% కమిషనర్‌లు ఆయా జిల్లాల్లో పర్యటించి సమాచార సేకరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 22ఏ నుంచి ఫ్రీహోల్డ్ అయిన భూమిని రిజిస్ట్రేషన్ల దగ్గర మరోసారి పరిశీలించి వాటిలో నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారో తేల్చాలని సీఎం ఆదేశించారు. రెవెన్యూ శాఖలో జరిగిన అక్రమాలు, ప్రభుత్వం తీసుకునే చర్యలపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు.

**భూ సమస్యలపైనే అధిక ఫిర్యాదులు**

"రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో భూములను అడ్డుపెట్టుకొని దోపిడీ చేశారు. జగన్ ప్రభుత్వ అక్రమాలపై ఈ రోజు సీఎం చంద్రబాబు నేతృత్వంలో సుదీర్ఘంగా సమీక్షించాం. మదనపల్లి ఫైళ్లు ఎంత దారుణంగా ఉన్నాయో చూశాం. వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ నాయకుల చేతుల్లో అధికారులు కీలుబొమ్మలుగా ఉన్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యంతో రెవెన్యూ కార్యాలయాలకు భద్రత లేకుండా పోయింది. ఈ విషయంపై ప్రభుత్వ కార్యదర్శి అక్కడికి వెళ్లి మరీ అధ్యాయనం చేశారు. మదనపల్లికి అధికారులు వెళ్లినప్పుడు ప్రజలు భారీగా తరలి వచ్చి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఉన్న ఆర్డీవో, అంతకు ముందు ఉన్న ఆర్డీవోతోపాటు గౌతమ్‌ను కూడా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్ని ఎకరాల భూమిని 22ఏ లో పెట్టారు ఎన్ని తొలగించారు... దాని ద్వారా ఎవరికి లబ్ధి కలిగింది ఆ లెక్కలను కూడా తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ల్యాడ్ గ్రాబింగ్ యాక్ట్ పైనా పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని నిర్ణయం తీసుకున్నాం" అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.

**పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు..?**

"గతంలో ఏపీలో కూడా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ఉండేది దాన్ని అధ్యయనం చేసి గుజరాత్‌లో యాక్ట్ తీసుకువచ్చారు... ఇప్పుడు మేము అధ్యయనం చేసి ఆ చట్టాన్ని ప్రజలకు మేలు చేసేలా నిర్ణయిస్తాం. ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టిన భూముల వివరాలను వెంటనే అందించాలని సీఎం ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సెంట్రల్ ప్రోగ్రాంను అడ్డం పెట్టుకొని తన పేరుతో వాటిని రాయించుకున్నారు. ఆయన పేరుతో ఉన్న సర్వే రాళ్లను ఎలా ఉపయోగించాలో పరిశీలిస్తాం. 78 లక్షల రాళ్లపై మాజీ సీఎం పేర్లు తీయాలంటే రూ.15కోట్లు ఖర్చవుతుంది. పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కావడం లేదు. ఇకపై క్యూఆర్ కోడ్‌తో పాటు భూమికి ఎలా వెళ్లాలో దారి కూడా చూపేలా ఇప్పుడు పాస్ పుస్తకం ఇస్తాం. 22 ఏ లో చేసిన తప్పులను కప్పిపుచ్చేలా మదనపల్లి ఫైళ్ల సంఘటన జరిగింది. విశాఖ పట్నం, ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, ఒంగోలులో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను పరిశీలించి ముఖ్య మంత్రి చంద్రబాబు అవసరమైన చర్యలు తీసుకుంటారు" అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

**మదన పల్లి ఫైల్స్‌పై..**

"మదనపల్లి సంఘటన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలేదు. రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. 100శాతం అక్కడ షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం లేదు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయినా జగన్మోహన్ రెడ్డి అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదు" అని మంత్రి అనగాని సత్యప్రసాద్ హచ్చరించారు.

# ఏపీ అంటే కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్యం?

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. రైతులు, ప్రజలు అల్లకల్లోలంలో కొట్టుకుని పోతున్నారు... మూలిగే నక్కపై తాటిపండు పడినట్లు మళ్లీ కోనసీమ ప్రాంతం వరదనీటిలో చిక్కుకుంది... మీ నీతి ఆయోగ్ సమావేశం ఇంకా ముగియలేదా ముఖ్యమంత్రి గారూ? అని షర్మిల ప్రశ్నించారు. ఇప్పుడు చేస్తున్న సాయం మీద స్పష్టత ఏదీ? అని నిలదీశారు. "బీహార్ లో వరదలు వస్తే బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు సాయం చేసింది. మరి ఏపీకి ఎందుకు ఇవ్వదు? ఏపీ అంటే కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్య ధోరణి? ఏపీకి చెందిన 25 మంది ఎంపీలు కూడా బీజేపీకే మద్దతు ఇస్తున్నారు కదా... అలాంటప్పుడు ఢిల్లీలో మీ భాగస్వాముల మీద ఒత్తిడి తెచ్చి వరద సాయం, మరిన్ని నిధులు, విపత్తు దళాలు ఎందుకు తీసుకురాలేకపోతున్నారు?

ఇప్పటికైనా ప్రాథమిక అంచనా, మధ్యంతర అంచనా జరిపించారా, లేదా? నష్ట పరిహారం మీద ఇంతవరకు స్పష్టత లేదు. ఇవన్నీ వదిలేసి పునరావాస కేంద్రాల గురించి మాత్రమే మాట్లాడుతూ, కనీసం ఎప్పుడు పర్యటిస్తారో కూడా చెప్పకపోవడం ప్రజలను కలచివేస్తోంది.

రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రతి రైతు ఎకరానికి రూ.15,000 ఖర్చు చేశాడు. దీంతోపాటే ఆస్తి నష్టం కూడా జరిగింది. మొత్తం నష్టం అంతా కలిపి సుమారు రూ.800 కోట్లు ఉంటుందని అంచనా. ఇంత భారీ ఎత్తున పంట నాశనం అయితే ఆదుకోవాల్సింది ప్రభుత్వమే కదా. కాంగ్రెస్ నాయకులం మెడ లోతు నీళ్లలో మునిగి రైతన్న కష్టాలు మీకు వివరించాం. మా నిబద్ధతతో మీకు పావు వంతు ఉన్నా మీ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపించదు.



వెంటనే వరద పీడిత ప్రాంతాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పర్యటించి రైతులను ఆదుకునే కార్యాచరణ అమలులోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అంటూ షర్మిల పేర్కొన్నారు.

**మీ శరీరంలో అణువణువు పిరికితనమే...**

జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి చంద్రబాబును నిలదీయాలని తాను చెబితే... అది చంద్రబాబుకు కొమ్ముకాసినట్టు మీకు అనిపిస్తోందా? అంటూ ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. మీ మూర?త్వానికి మిమ్మల్ని మ్యూజియంలో పెట్టాలి... అద్దంలో చూసుకోమని చెప్పింది అందుకే... మీకు చంద్రబాబు పిచ్చి పట్టుకుంది... అద్దంలో ఇప్పుడు కూడా మీకు చంద్రబాబే కనిపిస్తున్నట్టుంది అంటూ షర్మిల ఎద్దేవా చేశారు.

"సోషల్ మీడియాలో నన్ను అవమానించేంత ద్వేషం మీకుంది... అలాంటి ద్వేషం మాకు లేదు. కానీ తప్పును తప్పు అని చెప్పే ధైర్యం ఉంది. ఒక ప్రతిపక్షం మరో ప్రతిపక్షాన్ని ప్రశ్నించకూడదని ఎక్కడైనా ఉందా? తప్పు చేస్తే ఏ పార్టీనైనా ప్రశ్నించే అధికారం మాకుంది. అది అధికార పార్టీనా, లేక ప్రతిపక్షమా అన్నది ముఖ్యం కాదు. జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లకపోవడం తప్పు కాబట్టే తప్పు అని చెప్పాం. చట్ట సభను గౌరవించకపోవడం తప్పు కాబట్టే రాజీనామా చేయాలని అన్నాం. వైఎస్సార్ విగ్రహాలు కూల్చివేస్తే స్వయంగా అక్కడికి వచ్చి ధర్నా చేస్తానని అధికార పార్టీ వర్గాలను హెచ్చరించింది నేనే. మీరు అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ విగ్రహాలు కూల్చకుండా ఉంటే ఇప్పుడీ పరిస్థితి వచ్చేది కాదు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ యూనివర్సిటీ పేరు మార్చకపోయి ఉంటే ఇవాళ వైఎస్సార్ కు ఇంత అవమానం జరిగి ఉండేది కాదు. వైసీపీలో వైఎస్సార్ ను, విజయమ్మను అవమానించినవారే పెద్దవాళ్లుగా చెలామణీ అవుతున్నారు కదా. %ూ=జూ%లో %ూ=%ని ఎప్పుడో వెళ్లగొట్టారు... ఇప్పుడు ఉన్నది కేవలం %% అంటే వైవీ సుబ్బారెడ్డి, %ూ% అంటే సాయిరెడ్డి, %=% అంటే రామకృష్ణారెడ్డి మాత్రమే. వైఎస్సార్ లాగా అసెంబ్లీలో పోరాడడం మీకు చేతకాదులే... మీకు మీడియా పాయింటే ఎక్కువ. మీ వ్యక్తిగత ప్రయోజనాల కోసం శరీరంలో అణువణువు పిరికితనం పెట్టుకున్న మీరు బీజేపీతో అక్రమసంబంధం పెట్టుకున్నారు. వైఎస్సార్ ను వ్యతిరేకించిన బీజేపీకి రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారు... మీ అహంకారమే మీ పతనానికి కారణం" అంటూ షర్మిల నిప్పులు చెరిగారు. 'చంద్రబాబు ఏజెంటుగా రాజకీయాలు చేసేవారికి, ప్రజల తరఫున ప్రతిక్షణం ఆలోచించేవారికి తేడా ఉంటుంది షర్మిల గారూ' అంటూ వైసీపీ చేసిన ట్వీట్ కు షర్మిల పైవిధంగా స్పందించారు.

## ఎమ్మెల్సీల దారెటు....

**విజయవాడ :** అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తర్వాత ఆ పార్టీకి వరుసగా షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. పార్టీ నాయకులు ఒక్కొక్కరిగా వైసీపీని వీడి ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారు. తాజాగా వైసీపీకి మరో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. మంత్రి నారా లోకేశ్‌ను మండలి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ జకియా ఖానుమ్ కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. కొంతకాలంగా ఆమె వైసీపీని వీడి టీడీపీలో చేరతారనే ప్రచారం జరుగుతోంది. వైసీపీ నేతలు అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించినా, ఆమె మాత్రం శాసనమండలికి హాజరవుతున్నారు.మంత్రి ఫరూఖ్‌ను జకియా ఖానమ్ ఇటీవలే కలవడంతో ఊహాగానాలకు బలం చేకూరింది. ఇప్పుడు ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి నారా లోకేశ్ తో భేటీ అయ్యారు. లోకేశ్ తో పలు అంశాలపై ఆమె చర్చించారు. ఇప్పటికే మంత్రి ఫరూక్‌తో భేటీ అయిన ఆమె తాజాగా మంత్రి నారా లోకేశ్‌ను కుటుంబం సభ్యులతో వెళ్లి పుష్పగుచ్ఛం అందించి రావడం చూస్తుంటే త్వరలోనే ఆమె వైసీపీకి గుడ్ బై చెబుతారనే టాక్ నడుస్తోంది. రాయచోటి నియోజకవర్గానికి చెందిన జకియా ఖానంకు వైసీపీ నుంచి ఎమ్మెల్సీని చేయడమే కాకుండా.. మండలి డిప్యూటీ చైర్ పర్సన్ పదవి కూడా కట్టబెట్టింది పార్టీ. మూడేళ్ల పాటు పార్టీలో, పార్టీ పెద్దలతో బాగానే ఉన్న జకీయా ఈ మధ్య ఎందుకో వైసీపీతో అంటీముట్టనట్టుగానే ఉంటున్నారు. ఈ క్రమంలోనే పార్టీతో చెడిందని.. వైసీపీకి గుడ్ బై చెప్పడానికి సిద్ధమైనట్లు వార్తలు గుప్పుమన్నాయి. సరిగ్గా ఈ నేపథ్యంలోనే మంత్రి నారా లోకేశ్‌తో జకియా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్సీ జకియా ఖానమ్ కుటుంబ సభ్యులతో కలిసి మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి మరీ అభినందించారు. దాదాపు అరంగట శాసన మండలి లాబీలో ఈ భేటీ జరిగింది. టీడీపీలో చేరికపై ఆమె ప్రస్తావించగా.. లోకేశ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా టాక్ నడుస్తోంది. దీంతో ఇన్నాళ్లు టీడీపీలో చేరికపై వచ్చిన వార్తలకు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నట్లు అయ్యింది. జకియా ఖానం త్వరలోనే టీడీపీలోకి అంటూ అటు వైసీపీలో.. ఇటు తెలుగుదేశం పార్టీలోనూ పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. రాష్ట్ర శాసనమండలి చరిత్రలోనే మొట్ట మొదటిసారి ఓ మైనారిటీ మహిళను డిప్యూటీ చైర్ పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అప్పట్లో వైసీపీ ప్రచారం చేసుకుంది. సంఖ్యా పరంగా చూసుకుంటే మండలిలో టీడీపీకి బలం చాలా తక్కువగా ఉంది. ఏవైనా బిల్లులు పాస్ కావాలంటే మరింత మంది మండలి సభ్యులు అవసరం. ఈ నేపథ్యంలో వైసీపీ నుంచి ఎంతమంది వచ్చినా కాదనకుండా చేర్చుకునే ఆలోచనలో టీడీపీ ఉంది. భారీ ఓటమి తర్వాత పార్టీ నాయకుల్లోనూ నిస్తేజం ఆవరించింది. చంద్రబాబు నుంచి గ్రీన్ సిగ్నల్ రావడమే తరువాయి పార్టీ మారేందుకు చాలా మంది ఎమ్మెల్సీలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ కూడా ప్రచారం చేసుకుంటోంది. కానీ తమకు తాముగా చేర్చుకుంటే ప్రజల్లో చెడ్డపేరు వస్తుందని గ్రహించి సందర్భం కోసం ఎదురు చూస్తున్నట్టుగా తెలుస్తోంది.

## ప్రభుత్వ పథకాలకు మారనున్న పేర్లు...

**విజయవాడ :** ఐదేళ్లుగా పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేశారు జగన్. రాజకీయాలకు అతీతంగా అమలు చేసి చూపించారు. దాంతోనే గెలుపు సాధ్యమని భావించారు. కానీ ప్రజలు అలా భావించలేదు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కోరుకున్నారు. జగన్ హయాంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి లేకపోవడంతో ప్రజలు తిరస్కరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేయాలని సంకల్పించింది. అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు పోలవరం ప్రాజెక్టుపై దృష్టి పెట్టింది. వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంకల్పించింది. మరోవైపు పారిశ్రామిక రంగాలతో పాటు మౌలిక వసతుల కల్పనపై చంద్రబాబు సర్కార్ ఫోకస్ పెట్టింది. అయితే కూటమి పాలనకు 50 రోజులు దాటుతున్నా సంక్షేమ పథకాల జోలికి వెళ్లకపోవడంతో రకరకాల అనుమానాలు తావిచ్చాయి. అదే సమయంలో శాసనసభలో చంద్రబాబు ప్రకటన కూడా ఆలోచింపజేసింది. రాష్ట్రంలో దాదాపు పది లక్షల కోట్లు అప్పుచేసి వైసీపీ సర్కార్ దిగిపోయిందని.. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలంటే కష్టతరమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. దీంతో చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేయలేరని విమర్శలు ప్రారంభమయ్యాయి. సరిగ్గా ఇటువంటి సమయంలోనే సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి కూటమి సర్కార్ సన్నాహాలు ప్రారంభించింది. అందులో భాగంగా జగన్ హయాంలో అమలైన సంక్షేమ పథకాల పేర్లను.. సమూలంగా మార్పులు చేసింది. అప్పట్లో ప్రతి పథకానికి వైయస్సార్ తో పాటు జగనన్న పేర్లు పెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ పేర్లను మార్చింది. దేశ నాయకులు, మహనీయుల పేర్లతో పథకాలు కొనసాగించాలని నిర్ణయించింది.ముఖ్యంగా ప్రాథమిక విద్యలో అమలైన పథకాలకు ప్రస్తుతం గొప్ప వ్యక్తుల పేర్లు పెట్టారు. జగనన్న అమ్మ ఒడి పేరును తల్లికి వందనంగా మార్చారు. జగనన్న విద్యా కానుక పథకాన్ని సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర అని పేరు పెట్టారు. జగనన్న గోరుముద్దను డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజనంగా మార్పు చేశారు. నాడు నేడు పథకాన్ని మనబడి– మన భవిష్యత్తుగా, స్వేచ్ఛ పథకాన్ని బాలికా రక్షగా, జగనన్న ఆణిముత్యాలను అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారంగా పేర్లు మార్చారు.వాస్తవానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొన్ని పథకాల పేర్లు మార్పుపై ఉత్తర్వులు వచ్చాయి. ముఖ్యంగా జగన్ పేరుతో పెట్టుకున్న పథకాల పేర్లు మారాయి. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల పథకాల పేర్లను పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ గా మార్చారు. ఎస్సీలకు అమలవుతున్న జగనన్న విద్యా దీవెన పథకాన్ని అంబేద్కర్ ఓవర్సీస్ విద్యార్థి నిధిగా మార్పు చేశారు. వైయస్సార్ కళ్యాణమస్తు పేరును చంద్రన్న పెళ్లి కానుకగా, వైయస్సార్ విద్యోన్నతి పథకాన్ని ఎన్టీఆర్ విద్యోన్నతిగా మార్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పేరును.. సివిల్ సర్వీసెస్ పరీక్షల ప్రోత్సాహకాలుగా మార్పు చేసింది కొత్త ప్రభుత్వం.

## జర్నలిస్టులకు ఇళ్లు నిర్మించి ఇస్తాం

-మొదటిపేజీ తరువాయి



అధికారులకు సీఎం సూచనలు, సలహాలు చేశారు. ఇకపై కొత్త లబ్ధిదారులకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం మంత్రి పార్థసారధి మీడియాకు పలు కీలక విషయాలు వెల్లడించారు. గ్రామాల పరిధిలో పేదలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. పట్టణాల్లో పేదలకు 2 సెంట్ల స్థలాన్ని ఇస్తామని అన్నారు. కొత్త లబ్ధిదారులకు ఈ విధానం అమలు చేయనున్నామని వివరించారు.

**3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయం..**

"గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూసేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్ల ఇళ్ల స్థలం ఇవ్వాలని నిర్ణయించాం. ఇళ్ల నిర్మాణమనేది ప్రభుత్వానికి హై ప్రయార్టీగా ఉంటుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాబోయే 100 రోజుల్లో 1.25 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తాం. వచ్చే ఏడాదిలోపు 8.25 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నాం. గత ప్రభుత్వం ఎన్టీఆర్ ఇళ్ల లబ్ధిదారులను పక్కన పెట్టేసింది. ఇళ్లు పూర్తి అయినా వైసీపీ ప్రభుత్వం పేమెంట్లు చెల్లించలేదు. ఇలాంటి బాధిత లబ్ధిదారులకు చెల్లింపులు జరపాలని చంద్రబాబు ఆదేశించారు. మధ్య తరగతి ప్రజలకు ఎంఐజీ లే అవుట్లని ఏర్పాటు చేస్తాం" అని మంత్రి పార్థసారధి స్పష్టం చేశారు.

**జర్నలిస్టులకు ఇళ్లు నిర్మించి ఇస్తాం**

"జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణం చేపట్టి.. తక్కువ ధరలకు ఇళ్లను నిర్మించి ఇస్తాం. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహ నిర్మాణ శాఖకు అప్పగించాలనే అంశంపై చర్చ జరిగింది. ఇప్పటికే ప్రారంభించిన ఇళ్లను పూర్తి చేస్తాం. జగన్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి.. మౌలిక సదుపాయాలను కల్పించలేదు.. మా ప్రభుత్వంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల ఒక్క హౌసింగ్ శాఖలోనే రూ. 10 వేల కోట్ల మేర నష్టం వాటిల్లింది. ఎస్సీ, ఎస్టీలకు ఎలాంటి ప్రత్యేకతలు లేకుండా గత ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపట్టింది. 2014 – 2019 మధ్య కాలంలో నాలుగున్నర లక్షల మందికి రాష్ట్ర నిధులతో ఇళ్ల నిర్మాణం చేపట్టాం" అని మంత్రి పార్థసారధి పేర్కొన్నారు.

## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు గడువు పెంపు

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర కార్యాలయంలో సోమవారం నాడు పార్టీ నాయకులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**సాంకేతిక సమస్యలు..**

ఈ కార్యక్రమంలో పార్టీ , ప్రధాన కార్యదర్శి నాగబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. గత పది రోజులుగా సభ్యత్వ నమోదు కార్యక్రమం కొనసాగుతున్నదని తెలిపారు. ఏపీలో 175 నియోజకవర్గాలతోపాటు తెలంగాణలో ఎంతో ఉత్సాహంగా సాగుతున్నట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల నుంచి సభ్యత్వం తీసుకునేందుకు ప్రజలు ముందుకు రావడం శుభ పరిణామమని అన్నారు. సభ్యత్వ నమోదు సమయంలో కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని వివరించారు.

**పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ..**

తీవ్ర వర్షాలు ఇబ్బంది పెట్టినట్లు, సభ్యత్వ నమోదు సమయం మరికొన్ని రోజులు పెంచాలని విజ్ఞప్తులు తమ దృష్టికి వచ్చాయని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో సభ్యత్వ నమోదు గడువును మరో వారం రోజుల పాటు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని ఉద్ఘాటించారు. ఇప్పటి వరకు దాదాపు 10 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని వెల్లడించారు. గత ఏడాది కంటే ఎక్కువగా, రికార్డు స్థాయిలో సభ్యత్వాలు నమోదయ్యాయని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## అకడమిక్ క్యాలెండర్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

గాంధీ విద్యాలయాల్లో పోస్టుల భర్తీకి మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**వైసీపీపై వర్లరామయ్య ఫైర్..**

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విపక్ష వైసీపీపై మండిపడ్డారు. "అమరావతి: టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మరోసారి వైఎస్సార్‌సీపీపై, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. అధికారం ఉన్నప్పుడు జగన్ ఇంత గగ్గోలు పెట్టలేదని, నేడు ఏం చేసైనా పోగొట్టుకున్న అధికారం పొందాలని అతిగా ఆవేశపడుతున్నాడని మండిపడ్డారు. 31 రాజకీయ హత్యలు అని అబద్దాలు చెప్పడం అవగాహన లేని మాటలు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 31 రాజకీయ హత్యలు ఎక్కడ జరిగాయో ధైర్యం ఉంటే పేర్లు చెప్పాలని ఆయన నిలదీశారు. జగన్ రెడ్డి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అవినీతి సంపాదన ఉందని ఢిల్లీకి ఎగేసుకుపోతారా? అని ప్రశ్నించారు. "జగన్ రెడ్డికి తప్పుడు పేరు పెట్టారు... వైఎస్ గ్లోబెల్స్ రెడ్డి" అని పేరు పెట్టి ఉండాల్సిందని పంచ్‌లు వేశారు.

ఏ2 ఎక్కడ ఉన్నాడో..

ఢిల్లీకి వెళ్లి ఏదో చేయాలని చూశాడని, కానీ అబాసు పాలయ్యాడని వర్ల రామయ్య మండిపడ్డారు. "జగన్ రెడ్డి ఒక పెద్ద అబద్దాల కోరు. ఏ2 ఎక్కడ ఉన్నాడో తెలియదు.. సజ్జల ఎటు పోయాడో తెలియదు. మీ పాలనను గుర్తుచేసుకోండీ. 11 కేసుల్లో ఛార్జ్ సీట్లు ఎదుర్కొంటున్న వ్యక్తి మీరు. రూ.43 వేల కోట్లు కొట్టాశారని సీబీఐ చెప్పింది. అందుకే 16 నెలలైనా బెయిల్ రాలేదు. నేటికీ ప్రతి శుక్రవారం కోర్టుకు వెళ్లాలి. అబద్దాలు చెప్పి కోర్టులను మభ్యపెట్టి మాయ చేసి కోర్టులకు వెళ్లకుండా ఎగ్గొట్టి నీతులు వల్లిస్తారా?. మీ కంటిలోని దూలాన్ని పెట్టుకుని ఎదుటి కంటిలోని నలుసు కోసం పాకులాడుతున్నారా?. అధికారం పోయి 50 రోజులు అయినా మీ మీద ఉన్న కేసులపై ఎందుకు కోర్టులకు హాజరు కావడంలేదు. 11 కేసుల్లో ఛార్జిషీట్లు ఎదుర్కొంటూ. కోట్ల రూపాయల ప్రజాధనం కొట్టేసిన మీకు మాట్లాడే నైతిక హక్కు లేదు. జగన్ రెడ్డి క్రమం తప్పకుండా కోర్టుకు వెళ్లాలి. కోర్టులో నిర్ధోషిత్వాన్ని నిరూపించుకోవాలి. సామాన్యులు విచారణకు రాకుండా ఉంటే చట్టం ఊరుకుంటుందా? అలాగే జగన్ రెడ్డి కేసులను న్యాయస్థానం సమీక్షించి చర్యలు తీసుకోవాలి" అని వర్ల రామయ్య అన్నారు.

## తెరపైకి కాపు రిజర్వేషన్లు

**ఏలూరు :** కాపుల రిజర్వేషన్ల అంశం దశాబ్దాలుగా రగులుతూనే ఉంది. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఇదో పెండింగ్ అంశంగా మారిపోయింది. కాపు రిజర్వేషన్ ఉద్యమం పతాక స్థాయికి చేరినా ఫలితం ఇవ్వలేదు. అయితే ఈ ఉద్యమం ఒక పార్టీకి రాజకీయ ప్రయోజనం, ఇంకో పార్టీకి నష్టం చేకూర్చడం మాత్రం ఆనవాయితీగా వస్తోంది. కాపులకు రిజర్వేషన్లు ఇవ్వాలన్నది దశాబ్దాల కల. ఈ డిమాండ్ ఎప్పటినుంచో ఉంది. కానీ 2014 ఎన్నికలకు ముందు చంద్రబాబు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అదే సమయంలో ఆవిర్భవించిన జనసేన ఆ ఎన్నికల్లో పోటీ చేయలేదు. రాష్ట్రంలో టిడిపికి, కేంద్రంలో బిజెపికి మద్దతు ప్రకటించింది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కాపులకు రిజర్వేషన్లు కల్పించడంలో జాప్యం చేశారు. దీంతో కాపు రిజర్వేషన్ ఉద్యమాన్ని అందుకున్నారు ముద్రగడ పద్మనాభం. ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఉద్యమం విధ్వంసానికి దారితీసింది. ఈ క్రమంలో కేంద్రం ప్రకటించిన ఈబీసీ రిజర్వేషన్లు 10 శాతం లో.. ఐదు శాతాన్ని కాపులకు కేటాయించారు చంద్రబాబు. కాపులకు సంబంధించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు విదేశీ దీవెన పథకాన్ని సైతం ప్రారంభించారు. అయితే కాపుల్లో చంద్రబాబుపై ఒక రకమైన అభిప్రాయం ఏర్పడింది. అదే సమయంలో విపక్ష వైసిపి పై సానుకూలత ఏర్పడింది. పవన్ రూపంలో జనసేన ఉన్న కాపులు మాత్రం వైసీపీని ఆదరించారు. అయితే అధికారంలోకి వచ్చిన జగన్ కాపులకు రిజర్వేషన్ల అంశం తన పరిధిలో లేదని చెబుతూ.. చంద్రబాబు ఇచ్చిన ఈ బీసీ రిజర్వేషన్లలో ఐదు శాతాన్ని కూడా రద్దు చేశారు. దీంతో మోసపోయామని భావించిన కాపులు యూటర్న్ తీసుకున్నారు. పవన్ నేతృత్వంలోని కూటమికి నమ్మి మద్దతు తెలిపారు. ఎన్నికల్లో కూటమి అద్భుత విజయానికి కారణమయ్యారు.ఈ ఎన్నికల్లో కూటమి తరుపున ఎటువంటి హామీ ఇవ్వలేదు. కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని కూడా ప్రకటించలేదు. కానీ ఇప్పుడు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కురువృద్ధుడు హరి రామ జోగయ్య మళ్లీ రచ్చ ప్రారంభించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# ప్రభుత్వం చెప్పినట్లు చేయాలా..?

### అట్లా కుదరదు ఫోన్ పే కొడితేనే ఇసుక ట్రాక్టర్ రిలీజ్
### నాడైనా నేడైనా తీరు మారని జరుగుమల్లి పోలీసులు
### ముక్కున వేలేసుకుంటున్న ప్రజలు








(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జులై 29)
రాష్ట్ర ప్రభుత్వం ఎన్ డి ఎ శ్రేణులు, క్షేత్రస్థాయి నాయకులు పార్టీ శ్రేణులను ఇసుక, గ్రావెల్, రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడకుండా కట్టడి చేస్తుంటే ప్రకాశం జిల్లా సింగరాయకొండ సర్కిల్ పరిధిలోని జరుగుమల్లి పోలీసుల తీరు భిన్నంగా ఉంది. జిల్లా ఎస్పీ సైతం ఇటీవల స్టేషన్ క్షేత్ర స్థాయి పరిశీలన సందర్భంలోనూ స్టేషన్ సిబ్బంది పోలీసు అధికారిని ఇసుక మాఫియా, అక్రమ రవాణా చెలామణి గురించి ఆరా తీసి కట్టడి చేయాలని తగిన ఆదేశాలు ఇచ్చారని తెలిసింది. అయినా ఆ స్టేషన్ పోలీస్ అధికారికి మాత్రం ఎవరు ఏమీ చెప్పినా నాతీరే వేరు అని చాటి చెప్తూ తమ ఆత్మీయ బంధువుకి సంబంధించిన ఫోన్ పే నంబర్‌కి డబ్బు కొట్టించుకుని పోలీస్ స్టేషన్ ఎదురుగా విచ్చల విడిగా రవాణా అవుతున్న ఇసుక ట్రాక్టర్‌లను అదుపులోకి తీసుకుని వాటికి సంబంధించి ఎస్పైకి చెల్లించాల్సిన కప్పం తన ఆత్మీయ బంధువుకి చెందిన ఫోన్ పేకి చెలిస్తేనే పోలీస్ అదుపులోకి తీసుకున్న అక్రమ రవాణా చెలామణి చేస్తున్న ట్రాక్టర్‌లను యథేచ్ఛగా విడుదల చేస్తూ సొమ్ము చేసుకోవడంపై జరుగుమల్లి ప్రజలు ముక్కుపై వేలు వేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇసుకాసురుల ఆట కట్టించాలని ఎన్‌డీఏ శ్రేణులు వాటికి దూరంగా ఉండాలని నియత్రిస్తున్నా క్షేత్ర స్థాయిలో పోలీస్ అధికారులు ఈ విధంగా బరి తెగించి ప్రభుత్వ పోలీస్ పరువు తీస్తుంటే ఎవరికి చెప్పుకోవాలని స్థానికులు వాపోతున్నారు.

# ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలి

### గ్రీవెన్స్ సెల్‌లో వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)
కందుకూరు రోడ్డు లో కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుని సింగరాయకొండ కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌లో స్థానికులు విజ్ఞప్తి చేశారు. సోమరాజుపల్లి సర్వే నంబర్ 692 లో 75 సెంట్ల భూమి ఆమంచర్ల శేషయ్య శర్మ ఆరు దశాబ్దాలుగా తన అనుభవవిస్తున్నారు. డా ఆమంచర్ల శేషయ్య శర్మ ఈ భూమిలో పక్కా భవనం, షెడ్ లు ఏర్పాటు చేసుకుని ఉన్నారు. ఇటీవల కాలంలో ఆయన కుమారుడు వేంకటేశ్వర శర్మ వారసు డుగా అనుభవిస్తున్నాడు. కోర్టులో దీని పై జరిగిన వ్యాజ్యంలో ఈ సర్వే నంబర్‌లోని భూమి ప్రభుత్వ భూమిగా ఉందని దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోమని కోర్టు ఆదేశం ఉందని ఫిర్యాదు దారుడు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాడు.



| జిల్లా: ప్రకాశం | | | | మండలం: SINGARAYAKONDA , సింగరాయకొండ | | | | గ్రామం: SOMARAJU PALLI , సోమరాజుపల్లె | | | | Survey No:: 692/3 | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | సర్వే నెం | పూర్తి విస్తీర్ణం | సాగుకు పనికిరాని విస్తీర్ణం | సాగుకు పనికి వచ్చు విస్తీర్ణం | భూమి స్వభావం | శిస్తు (రూ.) | భూమి వివరణ | జలధారము | ఆయకట్టు విస్తీర్ణం | ఖాతా నెంబరు | పట్టాదారు పేరు (తండ్రి/భర్త పేరు) | అనుభవదారుని పేరు (తండ్రి/భర్త పేరు) | అనుభవదారుని విస్తీర్ణం (ఎకరాలు-సెంట్లు) | అనుభవ స్వభావం | రిమార్కులు |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 |
| 1 | 692/3 | 0.78 | 0.78 | 0 | ప్రభుత్వ భూమి | 0 | మెట్ట | లేదు | 0 | 2000003502 | నివాస గృహాలు (నివాస గృహాలు) | ప్రభుత్వ భూమి (ప్రభుత్వ భూమి) | 0.78 | ప్రభుత్వ భూమి | ఈ సర్వే నెంబర్ తహసిల్దారు గారిచే డిజిటల్ సైనింగ్ చేయబడలేదు |

# గంజాయి మత్తులో యువకుల దాడి

### అడ్డుకున్న ఓ దినపత్రిక ప్రతినిధి పై దౌర్జన్యం

(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, జులై 29)
గంజాయి మత్తులో యువకులు దాడి చేసిన ఘటన సోమవారం సాయంత్రం జాతీయ రహదారి 216 వేటపాలెం జంక్షన్ పక్కన ఉన్న పెట్రోల్ బంక్‌లో జరిగింది. పెట్రోల్ కొట్టించుకునేందుకు వచ్చిన కటారిపాలెంకు చెందిన యువకులు అప్పటికే అక్కడ పెట్రోల్ కొట్టించుకుంటున్న మరో ముగ్గురు యువకులపై దాడికి దిగారు. సంఘటన స్థలంలో ఉన్న స్థానికులు చెప్పిన వివరాల మేరకు జాతీయ రహదారి పక్కన ఉన్న పూర్ణ పెట్రోల్ బంకులో టూ వీలర్‌లో పెట్రోల్ నింపుకునేందుకు వెళ్లిన చీరాలకు చెందిన గుమ్మడి చైతన్య కుమార్, వేటపాలెంకు చెందిన మరో ఇద్దరు యువకులు పెట్రోల్ నింపుకొని ఫోన్ పే ద్వారా రుసుము చెలిస్తున్న క్రమంలో అక్కడకు వచ్చిన కటారిపాలెంకు చెందిన యువకులు ఎంత సేపు పెట్రోల్ కొట్టించుకుంటార్రా అంటూ అసభ్య కరంగా దుర్భాషలడుతూ దౌర్జన్యానికి దిగారు. అంతే కాకుండా తాము కటారిపాలెం వాళ్ళం రా, ఐదు నిమిషాలు ఇక్కడే వుండండ్రా, మీ అంతు చూస్తామంటూ బెదిరిస్తూ వాళ్ల స్నేహితులకు ఫోన్ చేయగా వివాదం జరుగుతుండగానే సుమారు ఇరవై మంది యువకులు రావడంతో దాడికి పాల్పడ్డారు. ఘర్షణను అడ్డుకునేందుకు ప్రయత్నించిన అక్కడే ఉన్న ఓ దినపత్రిక రిపోర్టర్‌ను సైతం వారు వదిలిపెట్టలేదు.



ఈ దాడిలో చైతన్య కుమార్‌కి తీవ్ర గాయాలయ్యాయి. దాడి చేసిన సమయంలో కటారిపాలెంకు చెందిన యువకులు గంజాయి మత్తులో ఉన్నారని బాధితులు చెబుతున్నారు. దాడిలో గాయపడిన యువకులను 108 ద్వారా చీరాల ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. విషయం తెలిసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

**వివాదాలకు కేంద్రంగా కటారిపాలెం**

వేటపాలెం మండలంలో కటారి పాలెం నిరంతరం వివాదాస్పదంగా మారడం ఆనవాయితీగా మారింది. కటారిపాలెం ఎప్పుడు వివాదాలకు కేంద్ర బిందువుగా ఉంటుంది. గతంలో వాడరేవు, రామాపురం గ్రామాల మీదకు మారణాయుధాలతో దాడులకు పాల్పడిన ఘటనలు అనేకం ఉన్నాయి. నిరక్షరాస్యత, కట్టుబాట్ల వెనుకబాటు తనంతో కొందరు గ్రామ పెద్దల ప్రోత్సాహం ఫలితంగా యువత మద్యం, గంజాయి అలవాట్లకు బానిసలై విచక్షణ కోల్పోవడం, భౌతిక దాడులకు పాల్పడడం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. ప్రభుత్వ యంత్రాంగం మద్యం, గంజాయి అమ్మకాల పై కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

# పట్టాదారు పాసుపుస్తకంపై రాజముద్ర పునరుద్ధరణ

### మంత్రి గొట్టిపాటి హర్షం
### రైతుల పాసుపుస్తకాల పై జగన్ ఫోటో పెట్టుకోవడం ప్రచార పిచ్చికి పరాకాష్ట



(షణ్ముఖ వెలుగు, అమరావతి, జులై 29)
త్వరలో రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందచేయాలన్న సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయంపై విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి పట్టాదారు పాసుపుస్తకం పై రాజముద్ర వేసి ఇస్తామని చెప్పిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని అన్నారు. దేశంలో ఎప్పుడూ, ఎక్కడా లేని విధంగా జగన్ మోహన్ రెడ్డి పట్టాదారు పాసు పుస్తకాలపై తన బొమ్మను ముద్రించుకున్నారని తెలిపారు. ఇది జగన్‌రెడ్డి ప్రచార పిచ్చికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ఇందు కోసం రూ.15 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని మండిపడ్డారు. పొలాల సరిహద్దు రాళ్లపై కూడా తన బొమ్మను ముద్రించి జగన్ మోహన్ రెడ్డి రూ.700 కోట్ల ప్రజాధనం వృధా చేశారని.. ఈ సొమ్మును సరిగ్గా వినియోగించుకుని ఉంటే రాష్ట్రంలోని ఏదో ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేదని వివరించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పాటైన ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను పోల్చి చూస్తే ప్రజాస్వామ్యానికి, నియంతృత్వానికి మధ్య ఉన్న తేడా స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.

# మాజీ మంత్రి బాలినేని విల్లాస్‌లో అధికారుల విస్తృత తనిఖీలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)
ఒంగోలు నగరం సమీపంలోని వెంగముక్కపాలెం ప్రాంతంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు భాస్కర్‌రెడ్డి నిర్మిస్తున్న శ్రీకరి ఎంపోరియమ్ విల్లాస్‌లో మైనింగ్, రెవిన్యూ, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విల్లాస్ నిర్మాణంలో అక్రమాలు జరిగాయంటూ గత కొంతకాలంగా జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తెలుగుదేశం పార్టీ నాయకులు ఇటీవల అధికారులను కలిసి ఫిర్యాదులు కూడా చేశారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. ఒంగోలు తహసిల్దార్ సుజన్‌కుమార్, మైనింగ్, సెబ్ అధికారులు (తరువాయి 4లో...)

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 110 ఫిర్యాదులు

## నెల్లూరు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 29)** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను నెల్లూరు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ఆదేశించారు. ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ జి. కృష్ణ కాంత్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదిదారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 110 ఫిర్యాదులు వచ్చాయన్నారు. నెల్లూరు టౌన్ పోలీస్ కాలనీకి చెందిన మహిళ, తన తండ్రి గారు అనుమానాస్పదంగా మరణించినట్లు, దాని విషయమై మనుబోలు స్టేషన్ నందు కేసు నమోదు అయినట్లు, మరణంపై సందేహాలు ఉన్నాయని, న్యాయం చేయాలని కోరగా, వెంటనే లోతుగా దర్యాప్తు చేసి న్యాయం చేయాలని ఆదేశించారు. అనంతసాగరం పరిధికి చెందిన ఖాజామొహిద్దీన్ అనే వ్యక్తి ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని అదే మండలానికి చెందిన వీరారెడ్డి వద్ద రూ. 2,40,000 నగదు తీసుకున్నట్లు, అదేవిధంగా జలదంకికి చెందిన వ్యక్తి, ఉలవపాడుకు చెందిన తేజ అనే వ్యక్తి దగ్గర రూ. 7,00,000 నగదు తీసుకొని ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసినట్లు ఫిర్యాదు చేసారు. అధిక కట్నం కోసం, అత్త, మామ, భర్త వేధింపులకు గురి చేస్తూ, ఇంటి నుండి గెంటివేసారని, నెల్లూర్ టౌన్ , బీవీ నగర్ కు చెందిన మహిళ ఫిర్యాదు చేసారు.. అదేవిధంగా చెడు అలవాట్లకు లోనై మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నట్లు ఇందుకూరుపేటకు చెందిన మహిళ ఫిర్యాదు చేసారు. అదేవిదంగా నెల్లూరు టౌన్ కు చెందిన మహిళను ప్రేమ పేరుతో మోసం చేసి, పెళ్ళికి నిరాకరించిన వ్యక్తిపై చట్ట పరంగా చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని ఫిర్యాదు చేసారు. వేదాయపాలెంనకు చెందిన నారాయణమ్మ అనే మహిళ ఇంట్లో 8 సవరల బంగారం, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ నందు 20 సవరల బంగారం దోచుకెళ్లినట్లు సూర్య నారాయణ ఫిర్యాదు చేసారు.. వెంటనే చోరీ సొత్తు రికవరీ చేయాలని సీసీఎస్ పోలీసులను ఎస్పీ ఆదేశించారు. కొడవలురుకు చెందిన వృద్దురాలిని కొడుకు, కోడలు పట్టించుకోకుండా వేధిస్తున్నారని సుబ్బరత్నమ్మ ఫిర్యాదు చేసారు. అదేవిధంగా ముత్తుకూరు పరిధిలో కొడుకు, కోడలు పట్టించుకోకుండా, తన ఇళ్ళు కూడా ఆక్రమించుకొని వేధిస్తున్నారని సుబ్బమ్మ ఫిర్యాదు చేసారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(క్రైమ్స్) ఏవీఆర్పీబీ ప్రసాద్, సీసీఎస్ డీఎస్పీ రామకృష్ణాచారి, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులురెడ్డి, ఎస్బీ సీఐ కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ మంత్రి బాలినేని విల్లాస్‌లో అధికారుల విస్తృత తనిఖీలు



ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. తనిఖీల సమయంలో మీడియాను లోపలకు అనుమతించలేదు. అయితే తనిఖీ చేసిన అధికారులు లోపల ఏం పరిశీలన చేశారనే విషయం మాత్రం బయటకు చెప్పలేదు. సెబ్ అధికారులను ప్రశ్నించగా తాము ఇసుకకు సంబంధించి మాత్రమే పరిశీలన చేశామని పేర్కొన్నారు. తనిఖీల సమయంలో అధికారులకు రక్షణగా తాలుకా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు నిర్మిస్తున్న విల్లాస్‌లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారన్న వార్త సోమవారం నగరంలో దావానంలా వ్యాపించింది. రాజకీయ వర్గాల్లో ఈ వ్యవహారం పెద్ద ఎత్తున చర్చనీయాంశం అయ్యింది.

# జ్ఞాన ప్రసూనాంభ దేవిని అలంకరణ



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 29)** మండల పరిధిలోని కరేడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంభ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆషాడ మాసం సందర్భంగా జ్ఞాన ప్రసూనాంబ దేవిని, కాళహస్తీశ్వర స్వామిని శాకాంబరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

# జడ్పీ హైస్కూల్‌లో శిక్ష సప్తాహ్ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 29)** మండలంలోని సుంకేసుల గ్రామంలో సోమవారం జడ్.పి హైస్కూల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల స్కూల్లో శిక్ష సప్తాహ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకేసుల టీడీపీ మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్ ఆధ్వర్యంలో శుభదిన్ తిధి భోజనం సందర్భంగా450 మంది విద్యార్థులకు 500 అరటిపండ్లు పంపిణి చేశారు. మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత చదువులకు ఎదగాలని ఉపాధ్యాయులకు, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్. పి.హెచ్ హైస్కూల్ హెడ్ మాస్టర్ పంగులూరి క్రిష్ణ ప్రసాద్, పాఠశాల ఉపధ్యాయులు, నియోజకవర్గ తెలుగు రైతు సంఘం ఉపాధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ అనుముల ప్రసాద్,మాజీ సర్పంచ్ మర్రిపూడి నడిపి కాశయ్య,మండల యూత్ అధ్యక్షుడు పాముల పోలురాజు,టిడిపి మండల ఉపాధ్యక్షులు సిరివెళ్ల కాశీరావు తెలుగుదేశం పార్టీ నాయకులు ముద్దపాటి కిష్టయ్య, ముద్దపాటి రమణయ్య, పర్సినేని బాల వెంకటేశ్వర్లు, జూపల్లి చిన్నబ్బి, మద్దూరి నారాయణ, సజ్జలదిన్నె వెంకటేశ్వర్లు, ఏరువా వెంకటేశ్వర్లు, దూదేకుల పెద్ద కాశయ్య, దూదేకుల చిన్న కాశయ్య, దార్ల వెంకట్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో చేరే వారు క్రమశిక్షణగా నడుచుకోవాలి

## పార్టీ ఆశయాలను, సిద్ధాంతాలను మననం చేసుకుంటూ ప్రజల సమస్యలకు అండగా నడవాలి

## జనసేన నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్






**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 29)** జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయం గోమతి నగర్‌లో నెల్లూరు సిటీ 50 డివిజన్ నుంచి చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల అండగా ఉండడం వల్ల రాష్ట్రంలోనే గాక కేంద్రంలో కూడా విశేష ఆదరణ లభించింది. వారు శాసనసభలో తప్పు తాను చేసినా శిక్ష వేయాల్సిందే అని బాహాటంగా చెప్పి తన హుందాతనాన్ని చాటుకున్నారన్నారు. జనసేనలో ఉన్నవారు, చేరేవారు కూడా అదే క్రమశిక్షణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. క్రమశిక్షణ కమిటీ హెడ్‌గా కూడా తనను నియమించడం మరింత బాధ్యతను ఇచ్చిందన్నారు. కాబట్టి పార్టీ లో చేరే ప్రతి ఒక్కరు కూడా బాధ్యతలు కలిగి ఉండాలన్నారు. తల మానికమైన గెలుపును అందించిన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గౌరవానికి భంగం కలిగించకుండా ప్రజాసమస్యకులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేములపాటి అజయ్‌తో పాటు జనసేన పార్టీ లీగల్ సెల్ డిస్టిక్ ఇంచార్జ్ చదలవాడ రాజేష్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్,నెల్లూరు సిటీ పర్యవేక్షకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, రూరల్ పర్యవేక్షణ చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొని పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

# ఘనంగా శుభదిన్ భోజన్ కార్యక్రమం

## భోజనం ఏర్పాటు చేసిన టీడీపీ నాయకులు బండార మదన్








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29) కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్ష సప్తహు కార్యక్రమంలో భాగంగా శుభదిన్ భోజన్ కార్యక్రమం మానికి అన్నదాతగా తెలుగుదేశం పార్టీ నాయకులు బండారు మదన్ చిన్నపిల్లల కోసం భోజనం ఏర్పాటు చేయటం అభినందనీయమని ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణకుమారి అన్నారు. నగరంలోనీ బండ్లమెట్టలో గల ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఈ నెల 22 నుంచి 29వ తేదీ వరకు వారం రోజులు పాటుగా జరుగుతున్న శిక్ష సప్తాహు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత టిడిపి నాయకులు బండారు మదన్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకంలో నాకు అన్నదాన కార్యక్రమం చేపించే అవకాశం ఇచ్చినందుకు యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారని, భవిష్యత్తులో కూడా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలియజేశారు. సామాజిక బాధ్యత సాహసంతి భోజనం అనే నినాదంతో ఈ కార్యక్రమం వారం రోజులు జరుగుతుందని, చివరి రోజు నాకు అవకాశం రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. విద్యార్థులు విద్యార్థునీలు కష్టపడి చదువుకొని మంచి ఉన్నత భవిష్యత్తుకు ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సింగరాజు రాంబాబు,



తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కొటారి నాగేశ్వరరావు, గుంటూరు రాంబాబు, మాజీ కౌన్సిలర్ పిఎస్ బాబు, ఉషా, మధు, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అర్ల వెంకటరత్నం, పావులూరి వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాసరావు, పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటారు.



# తరగతి గదులను తరగని గనులుగా తీర్చిదిద్దుకోవాలి



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 29)** ప్రకాశం జిల్లా పొదిలి లోని శ్రీ వివేకానంద జూనియర్ కళాశాలలో ప్రముఖ మానసిక తత్వవేత్త మందుముల రాధాకృష్ణ రావు ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసము, ప్రేరణా తరగతిని నిర్వహించారు. పాలమూరు విశ్వవిద్యాలయం తత్వవేత్త, హైదరాబాద్ ముఖ్యమంత్రి అయిన బూర్గుల రామ కృష్ణారావు మనవడైనా మందుముల రాధాకృష్ణారావు సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ మానసిక ఒత్తిడిని జయిస్తూ పరీక్షలంటే పండుగలని, ప్రణాళికా బద్దంగా చదివితే అమోఘమైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలపై ఉంచిన ఆశయాలు సత్ఫలితాలను ఇవ్వడం లేదన్నారు. తరగతి గదులను తరగని గనులుగా భావించి బద్ధకం, సోమరితనం, అశ్రద్దలను వదిలిపెట్టాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యం కె కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బోనం శ్రీనివాసరెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# చట్ట ప్రకారం మృగాడికి కఠినంగా శిక్ష పడేలా చూస్తాం

## బాలిక తల్లిదండ్రులకు భరోసా కల్పించిన కావలి ఎమ్మెల్యే

**(షణ్ముఖ వెలుగు, కావలి, జులై 29)**

కావలి పట్టణంలోని తుఫాన్ నగర్‌కు చెందిన చిన్నారిపై అఘాత్యానికి పాల్పడిన నిందితుడికి చట్ట ప్రకారం కఠినంగా శిక్ష పడేలా చూస్తామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం కావలి డిఎస్పీ ఎం.వెంకట రమణ, రెండో పట్టణ సిఐ కే. శ్రీనివాస రావులతో కలిసి బాలిక నివాసానికి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి చేరుకున్నారు. బాలిక తల్లిదండ్రులను పరామర్శించారు. చిన్నారి తల్లిదండ్రులను, ఇళ్ల పరిసరాల ఫోటోలు తీస్తున్న వారిపై ఎమ్మెల్యే మండిపడ్డారు. వారికి న్యాయం చేయడానికి వచ్చాం, ఫోటోలు తీసి వారిని వీధుల పాలు చేయవద్దని అన్నారు. బాలికకు సత్వరం న్యాయం జరిగేలా చూస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుభదిన భోజన్ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 29)**

ఉలవపాడు గ్రామ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తాహ ముగింపు ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుభదిన భోజన్ కార్యక్రమం చాలా అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు ఆదిశేషయ్య, ఇతర ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు



400 మంది విద్యార్థులతో మధ్యాహ్న భోజన కార్యక్రమం అద్భుతంగా జరిగింది. దాత పబ్బిశెట్టి శ్రీనివాసరావు విద్యార్థినీ, విద్యార్థులు అందరికీ స్వీట్, హాట్, పెరుగు, ప్రత్యేక వంటకాలు చేయించారు. విద్యార్థులు అందరూ కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు సమావేశాన్ని ఏర్పాటు చేసి ఎన్ఈపి 2020 కార్యక్రమం ఉద్దేశాలను ఈ వారం రోజులు జరిగిన వివిధ కార్యక్రమాల గురించి సమీక్షించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్ఈపీ 2020 ఆకారంలో విద్యార్థులందరూ చక్కగా కూర్చుని భోజన కార్యక్రమాన్ని ముగించారు.

# విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 29)**

నాణ్యమైన విద్యుత్‌కు శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేయనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా కనిగిరి పట్టణంలోని వివిధ ప్రాంతంలో మున్సిపల్ చైర్మన్ పర్యటించి క్షేత్రస్థాయిలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పట్టణంలో ఏ ప్రాంతంలో లో- వోల్టేజీ వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారో ఆ ప్రాంతంలో అదనపు, కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, అలాగే శిథిలావ్యవస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి త్వరలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయుటకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించి మంచి నాణ్యమైన విద్యుత్ పొందుదడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ పవన్ కుమార్, టిపిఓ వివేకానంద కుమార్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపూడి ఏఏ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం

## టిడిపి నాయకులు హామీ



**(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, జులై 29)**

మండల కేంద్రమైన మరిపూడి ఎస్సీ కాలనీ లోని ఏ ఏ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని టిడిపి మండల కన్వీనర్ చెరెడ్డి నరసారెడ్డి రాష్ట్ర రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటూ హనుమారెడ్డిలు హామీ ఇచ్చారు. సోమవారం మరిపూడి ఏఏ ప్రాథమిక పాఠశాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన తిథి భోజనం(శుభ దిన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశనికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముద్ద వీవోల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు అదనపు గదులకు తమ వంతు కృషి చేయాలని విద్యార్థులకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అందుకు టిడిపి కన్వీనర్ నర్సారెడ్డి స్పందిస్తూ తాగునీటికి కొళాయిని ఏర్పాటు చేస్తానని పాత సొంపుకు నీళ్లు సప్లై చేసి వాటర్ ట్యాంక్‌కు తాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. గొంటు హనుమ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న 94 మంది విద్యార్థిని, విద్యార్థులకు నోట్‌బుక్‌లు ఉచితంగా పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఎర్రమోతు శ్రీనివాసులు ప్రసంగిస్తూ అదనపు గదులకు ప్రహరీ నిర్మాణానికి తమ వంతులో భాగంగా ప్రభుత్వం నిధులు వెచ్చించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు తిథి భోజన కార్యక్రమానికి సహకరించిన ఎస్సీ సెల్ టిడిపి మండల కన్వీనర్ గురిజాల పోలయ్య కరెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది గురిజాల జర్జిలు విద్యార్థులకు తమ సొంత నిధులతో చికెన్‌తో భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం



అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, టిడిపి సీనియర్ నాయకులు చేరెడ్డి నరస రెడ్డి, బీసీ నాయకులు కొనిదెన మోహన్ రావు, పాఠశాల ఉపాధ్యాయుణిలు నంది వర్షనమ్మ, సిహెచ్ కోటేశ్వరమ్మ,ఏ సత్యవతి, శ్రీనివాసులు, సిఆర్పి జిలాని, అకౌంటెంట్ ఆరిఫ్, టిడిపి ఎస్సీ విభాగం నాయకులు కొంద్రు జాన్, కొంద్రు రూబెన్, గురజాల కాటయ్య, గురిజాల రామయ్య, నేలపాటి నరసయ్య, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన కార్మికుల అక్రమ తొలగింపులు మానుకోవాలి

## తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి మీరే న్యాయం చేయండంటూ మధ్యాహ్నం భోజన కార్మికులు సబ్ కలెక్టర్ వినతి



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జులై 29)**

ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన పథక నిర్వాహకులుగా గత 23 ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న, కార్మికులను అకారణంగా రాజీనామా చేయమని బలవంతం చేస్తూ, బెదిరించి రాజీనామాలు చేయిస్తున్నారని అన్నారు. గతంలో మధ్యాహ్నం భోజన కార్మికులు తమ సమస్యలపై ఆందోళన చేసిన సందర్భంలో మా ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే చిరుద్యోగుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత సమస్యలు పరిష్కరించకపోగా ఉన్న ఉపాధిని ఊడగొట్టే చర్యలకు పూనుకోవటం విచారకరమని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిరు ఉద్యోగులను ఎవరిని తొలగించే విధానం మాది కాదు అని ప్రకటించారు. కానీ క్షేత్రస్థాయిలో కొందరు నాయకులు చిరు ఉద్యోగులను తొలగిస్తు న్నారని 22 సంవత్సరాలుగా పాఠశాలలో పిల్లలకు భోజనం వండి, ఒడ్డిస్తున్నామన్నారు. ప్రభుత్వం సరైన సమయానికి వేతనం ఇచ్చిన ఇవ్వకపోయినా, అప్పులు చేసి సైతం పిల్లలకు అన్నం పెట్టామని ఇప్పుడు మమ్మల్ని అకారణంగా తొలగిస్తే మేము ఎలా బతకాలి అని వారి సమస్యను మొరపెట్టుకున్నారు. తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరిం చారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చి సమస్యను వివరించారు. ఆయన స్పందిస్తూ వెంటనే సంబంధిత అధికారులు పిలిపించి మాట్లాడతానని, కలెక్టర్ దృష్టికి విషయం తీసుకెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు జె నాగరాజు, మిడ్ డే మిల్స్ యూనియన్ నాయకులు సుబ్బలక్ష్మమ్మ, ఈశ్వరమ్మ, బాలనాగమ్మ, కొండమ్మ, తిరుపతమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**

పారిశుద్ధ్య కార్మికుల్ని తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మున్సిపాలిటీ యూనియన్ తరపున ఒంగోలు నగర కమిటీ డిమాండ్ చేశారు. స్థానిక ఒంగోలు నగరపాలక సంస్థ నందు కోవిడ్ పారిశుద్ధ కార్మికులు సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి యూనియన్ నగర కార్యదర్శి టి విజయ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర్ కార్యదర్శి టి.మహేష్ మాట్లాడుతూ ఒంగోలు నగరపాలక సంస్థ నందు పారిశుద్ధ్యంల్లో పనిచేస్తున్న కోవిడ్ కార్మికుల,అందర్నీ కనీస వేతనాలు వేతనాలు అతి తక్కువ వేతనాలతో ఐదేళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. వీరు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం "కోవిడ్ కార్మికులందరికీ ఆప్కాస్‌లో తీసుకోవాలని మెరుగైన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అధికారం వచ్చిన రెండు నెలలకే పారిశుధ్య కార్మికులపై తొలగించటం అనేది విధులు నుంచి ఆపడం అనేది చాలా దుర్మార్గమన్నారు. తొలగించిన ప్రతి కార్మికుని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన పోరాటం తీవ్రత చేస్తావని హెచ్చరించారు. నిరసన కార్యక్రమం అనంతరం అసిస్టెంట్ కమిషనర్ ఆర్ రవీంద్రనాథ్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, తొలగించిన కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలని, కోవిడ్ కార్మికులందరినీ ఆఫర్స్‌కి తీసుకోవాలని పారిశుద్ధ్య కార్మికునికి ఈఎస్ఐ కార్డులు, వెంటనే ఇవ్వాలని కోవిడ్ కార్మికులకి సెలవులు ఇవ్వాలని..కనీస వేతనం 15000 రూపాయలు కోరారు. ఈ సమస్యలను త్వరగా పరిష్కారం చేస్తావని చెప్పడం జరిగింది. యూనియన్ కే సామ్రాజ్యం, ఆర్ రాములు, కె వెంకటేశ్వర్లు, కె వంశీ, కే పద్మ, బి దివ్య, యాకోబు, ఆమోస్, కే శ్యాం, ఎస్‌కె ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.




# జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం నమోదు

## కిషోర్ గునుకుల

## ప్రత్యక్షంగా కలవనవసరం లేదు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 29)**

సభ్యత్వ నమోదు ఇంకా జరుగుతుందని తెలియని వారికి తెలియజేసి పార్టీ గుర్తింపు కోరుకునే వారికి సభ్యత్వ నమోదు చేసుకుందామని ఆ పార్టీ నాయకులు కిషోర్ గునుకుల తెలిపారు. జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో జిల్లాలో 10000 లోపు ఉన్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం 25 వేల దాటిందన్నారు. రూ.500లు పార్టీకి కట్టి పార్టీలో తాము భాగస్తులమని బాధ్యతను చాటుకున్న కార్యకర్తలకు దానికి రెట్టింపు మొత్తాన్ని జోడించి రూ.50,000 వరకూ ప్రమాదం జరిగితే హాస్పిటలైజేషన్‌కు రూ.50,000 ప్రమాదవశాత్తు అనుకుని పరిస్థితుల్లో వ్యక్తిని కోల్పోతే ఇచ్చి వారి కుటుంబాలకు భరోసా ఇస్తూ జనసేనాని పవన్ కళ్యాణ్ చేస్తున్న మహా యజ్ఞంకు తోడు నడవాలన్నారు. ముఖ్యంగా నెల్లూరు సిటీలో 5000 సభ్యత్వాలకు చేరువలో ఉన్న క్రియాశీలక సభ్యత్వాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# దివ్యాంగునికి శ్రవణ యంత్రం అందజేత

## జిల్లా జాయింట్ కలెక్టర్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**

సోమవారం గ్రీవెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో దివ్యాంగుల సమస్యల పట్ల జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ వెంటనే స్పందించారు. బాధితులకు భరోసా ఇచ్చారు. ఒంగోలు పట్టణానికి చెందిన లక్కవరపు భాస్కర్ తండ్రి బ్రహ్మానందం అను దివ్యాంగుడు (15)పుట్టుకతో వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. ఈ సమస్య దైనందిన జీవితానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తుందని గ్రీవెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ విన్నవించుకున్నారు. అదేవిధంగా కురిచేడు మండలం నాయుడుపాలెం చెందిన మొగిలి కొండల కుమారుడు మునీంద్ర, తనకు వీల్ చైర్ ఇప్పించాల్సిందిగా గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన జాయింట్ కలెక్టర్ వారు దరఖాస్తుదారులకు వెంటనే న్యాయం చేయాల్సిందిగా దివ్యంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి అర్చనను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు భాస్కర్ అనే బాలునకు శ్రవణ యంత్రమును సమకూర్చారు. ఈ శ్రవణ యంత్రాన్ని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ వారి చేతుల మీదుగా గ్రీవెన్స్ హాల్లో బాలునికి అందజేశారు. మొగిలి మహేంద్రకు త్వరలో వీల్ చైర్ ఏర్పాటు చేయనున్నట్లు దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగ ద్రోహి మోడీ

**బడ్జెట్ కేటాయింపుల్లో రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు, కార్మికులకు తీరని ద్రోహం**
**బిజెపి కోతల ప్రభుత్వం**
**రైతుల కష్టాన్ని కార్పోరేట్లకు దోచిపెట్టడమే లక్ష్యంగా బిజెపి పాలన**
**కేంద్ర బడ్జెట్‌ను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి**
**సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు**
**విజయవంతంగా కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**

కేంద్ర బడ్జెట్లో వ్యవసాయానికి, రైతాంగానికి, వ్యవసాయ కార్మికులకు, కార్మికులకు కేంద్ర ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ రంగారావు ధ్వజమెత్తారు. ఒంగోలు కలెక్టర్ ఎదుట సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కేంద్ర బడ్జెట్ ప్రతుల దగ్ధం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి కార్మిక సంఘాల నాయకులు పివిఆర్ చౌదరి, జీవి కొండారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, భీమవరపు సుబ్బారావు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. కార్యక్రమంలో చుండూరి రంగారావు మాట్లాడుతూ 2024-25 కేంద్ర బడ్జెట్లో 9 అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వం పేర్కొన్నారు. తొమ్మిదిలో కూడా వ్యవసాయరంగం మొదటిది అన్నారు. అయితే అందుకు అనుగుణంగా కేటాయింపులు మాత్రం జరగలేదన్నారు. వ్యవసాయానికి రెట్టింపు ఆదాయం అన్న మోడీ హామీకి తూట్లు పొడిచేలా కేటాయింపులు ఉన్నాయన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల మేరకు సమగ్ర పంటల ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం అదనంగా కలిపి మద్దతు ధర ప్రకటించవలసి ఉంటుందన్నారు. అయితే గత నెలలో మద్దతు ధర ప్రకటించిన పంటలు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సుల ధరల కన్నా 28 నుండి 35 శాతం వరకు తక్కువగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని బట్టి రైతాంగానికి ఎలా పెద్దపీట వేశారో మోడీ చెప్పాలని నిలదీశారు. ఇది దివాలా కోరు ప్రభుత్వం అని విమర్శించారు. ఇది సబ్సిడీల కోత ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. ఎరువులకు 2022- 23 ఆర్థిక సంవత్సరంలో సబ్సిడీ నిమిత్తం రూ. రెండు లక్షల 51 వేల 340 కోట్లు కేటాయిస్తే, 2023 -24 ఆర్థిక సంవత్సరంలో రూ. ఒక లక్ష 95వేల 421 కోట్లు కేటాయించారు. అలాగే 2024 -25 ఆర్థిక సంవత్సరంలో రూ. 1 లక్ష 64 వేల 561 కోట్లు కేటాయించారని అన్నారు. మొత్తం మీద ఎరువుల సబ్సిడీకి కేటాయించిన నిధులు రూ.90 వేల కోట్లకు పైగా కోత పెట్టారన్నారు. అలాగే ఆహార సబ్సిడీలో రూ. 61 వేలకోట్లు కోత విధించారు అన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో ఇరువుల ధరలు పెరుగుదలను చూస్తే కేంద్ర ప్రభుత్వం రైతాంగం పై ఎంత దుర్మార్గంగా



వ్యవహరిస్తుందో అర్థం అవుతుందన్నారు. రైతన్నల శ్రమలు కార్పొరేట్ శక్తులకు దోతి పెట్టడమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పివిఆర్ చౌదరి, జీవి కొండారెడ్డి మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న 44హక్కులను, చట్టాలను 4 లేబర్ కోడ్ లు గా కేంద్ర ప్రభుత్వం మార్చింది అన్నారు. కార్మికులు కనీసం సంఘాన్ని పెట్టుకునే హక్కును కూడా కోల్పోయారు అన్నారు. పని గంటల విధానానికి మంగళం పాడే పరిస్థితి నెలకొంది అన్నారు. కార్మికులకు బిజెపి ప్రభుత్వం తీరని అన్యాయం చేసి వాది శ్రమను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు.వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, భీమవరపు సుబ్బా రావు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు, గ్రామీణ ప్రాంత పేదలకు జీవనాధారమైన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం దిశగా కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు ఉన్నాయన్నారు. ఉపాధి హామీ పథకానికి కేవలం రూ.




లక్ష 25కోట్లు మాత్రమే కేటాయించారు అన్నారు. గతంతో పోల్చుకుంటే ఉపాధి హామీ పథకానికి రూ. 86 వేల కోట్లు కోత విధించారు. ఇది పేదల కడుపు కొట్టటమే అన్నారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు, గంటెనపల్లి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు ఉప్పుటూరు ప్రకాష్ రావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, కౌజు రైతు సంఘం జిల్లా నాయకులు వి.బాలకోటయ్య, వేజెండ్ల శివరాం, ఆవుల సుబ్రహ్మణ్యం, పిఓడబ్ల్యు పద్మ, పి సుబ్బారావు, పాటిబండ్ల సిద్దయ్య, కాట్రగడ్డ వెంకటకృష్ణ, మండవ శ్రీనివాసరావు, అయ్యప్పరెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, పల్లా హనుమంతరావు, జి రమేష్, సుల్తాన్ భాష, సిరి నారాయణ, సిరిమామిళ్ల ఆదినారాయణ, పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని, విద్యార్థులకు సామూహిక భోజన కార్యక్రమం





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 29)**

పొదిలి పట్టణంలోని పాతూరు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్లో శిక్ష సత్పాహ ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం సమాజాన్ని పాఠశాలలో భాగస్వామ్యం చేయుట గురించి విద్యార్థిని, విద్యార్థులందరికీ సామూహిక భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ , సరస్వతి దేవి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ఉపన్యాసించారు. ఈ సందర్భంగా శాలువాతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్‌వీఎస్ కుమార్, పాఠశాల అధ్యాపక బృందం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మాజీ సర్పంచ్ షేక్ జిలాని, కోటి, తదితరులు పాల్గొన్నారు.

# మాతాశిశు ఆరోగ్య సంరక్షణ చర్యలు



**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జులై 29)**

వైద్యసిబ్బంది మాతాశిశు సంరక్షణ చర్యలు చేపట్టాలని డాక్టర్ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం కాంబాకం గ్రామ పంచాయతీలోని హెల్త్ సెంటర్ ను జిల్లా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులు పరిశీలించారు. తొలుత రికార్డులు తనఖీ చేశారు. ఈ సందర్భంగా గర్భిణీలు , బాలింతలతో సమావేశం నిర్వహించారు. డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గర్భిణీలకు మాతశిశు సంరక్షణ కార్డులు తప్పని సరిగా ఇవ్వాలని, కార్డులో వారికి అందించే సేవల వివరములు నమోదు చేయాలన్నారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలని సూచించారు. గర్భవతులకు క్రమం తప్పకుండా ప్రతి నెల వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు దోమతెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమం లో స్టాటికల ఆఫీసర్ సి.నాగేంద్ర కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ పి. ప్రకాష్ , ఇన్చార్జర్ ఎ.బేబీ రాణి , చిన్నపాండూరు పీహెచ్ సి డాక్టర్ వై అనిత,యం పి హెచ్ ఈ ఓ రవీంద్రుడు, పి హెచ్ యన్ రానెమ్మ, సూపర్వైసర్ పవన్ కుమారి, సి హెచ్ ఓ పల్లిపట్టు బేబీ , ఎ యన్ యమ్ సజ్జా కామేశ్వరి, ఆశ వవర్కర్లు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో తిథి భోజనం ఏర్పాటు



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జులై 29)**

కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల్లో స్థానిక దాతల సహకారంతో నిర్వహించ తలపెట్టిన ప్రధానమంత్రి పోషణ్ పథకంలో భాగంగా సోమవారం సోమరాజు పల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు అగ్రిబోయిన రాంబాబు, పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలో మల్లికార్జున నగర్ ప్రాథమిక పాఠశాల నందు న్యాయ సేవా సహాయకులు, రోటరీ క్లబ్ కార్యదర్శి పంతగాని వెంకటేశ్వర్లు ఆర్థిక సహకారంతో చిన్నారులకు తిథి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వేల్పుల వెంకట్రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి పోషణ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంతో పాటుగా స్థానిక దాతల సహకారంతో విద్యార్థులకు భారతీయ సాంప్రదాయ ఆహార పద్ధతిలో తిథి భోజనం ఏర్పాటు చేసి, పాఠశాలల అభివృద్ధిలో ప్రజలను మమేకం చేయడమేనన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, అంబటి బ్రహ్మయ్య, ఉపాధ్యాయులు శీలం ప్రసాద్ రావు, లలిత కుమారి, రమణి, పాఠశాల చైర్మన్ ఏలూరి శ్రీను, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నుచ్చుపాద ప్రాజెక్టులో చేపలు పట్టుకునేందుకు లైసెన్సులు మంజూరు చేయాలి

## కలెక్టరేట్ వద్ద యానాదుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**

పామూరు మండలంలోని నుచ్చుపాద ప్రాజెక్టులో హైకోర్టు ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 250 మంది మత్స్యకారులకు చేపలు పట్టుకునేందుకు లైసెన్సులు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినా ఇంతవరకు లైసెన్సులు ఇవ్వలేదని నిరసిస్తూయానాదుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా యానాదుల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు మాట్లాడుతూ పామూరు సిఎస్‌పురం మండలాల పరిధిలోని యానాది గిరిజనులు చెందిన మత్స్యకారులు నుచ్చు పాద ప్రాజెక్టులో చేపలు పట్టుకునేందుకు అర్జీ చేసుకోవడంతో పాటు వారికి నైపుణ్య పరీక్షలలో నిర్వహించాలని వాటిలో కూడా ఉత్తీర్ణత సాధించిన వారికి లైసెన్సులు ఇవ్వాలని హైకోర్టుతో పాటు జిల్లా కలెక్టర్ కూడా ఆదేశించినా ఇంతవరకు మత్స్యకారులకి అవకాశం కల్పించలేదని వారు విమర్శించారు. మత్స్య శాఖ అధికారులు కేవలం కొంతమందికే లోబడి వారు చెప్పిన మాట వింటున్నారని 40 మందికి మాత్రమే లైసెన్స్ నుంచి మత్య సంపదనం కొల్లగొడుతున్నారని వారు ఆరోపించారు. తక్షణం దాదాపు 240 మంది నైపుణ్యత కలిగిన మత్స్యకారులకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యానాది హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొట్లూరి లక్ష్మయ్య, చెవూరి కొండయ్య, రాపూరి చంద్రమౌళి,చేవూరి భాస్కరరావు, ఎల్ ఎల్లయ్య, తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు అరటిపండ్లు పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, జులై 29)**

కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే మధ్యాహ్న భోజన కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణ బాలుర ఉన్నత పాఠశాలలో శిక్షా సప్తాహ్-శుభ్ దిన్ భోజన్ కార్యక్రమంలో భాగంగా దాత ఆర్యవైశ్య ప్రముఖులు మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ సహకారంతో 957 మంది పిల్లలకు భోజన సమయంలో అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 శ్రీనివాసరావు, జిల్లా బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, బొంతల హరిక్రిష్ణ పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకంనకు పేదల పెన్నిధిగా అన్నపూర్ణగా పేరొందిన డొక్కా సీతమ్మ పేరు పెట్టడం సంతోషదాయకం అని ప్రసంగించారు.








# చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, కోటేశ్వరి దంపతులకు అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జులై 29)**

కొమరోలు మండలం అల్లినగరం మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షతన జరిగిన శుభ తిది సహ పంక్తి భోజనాల కార్యక్రమానికి దాతలుగా ప్రకాశం జిల్లా పొదిలి యూనిట్ గాండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు చిట్టెం శెట్టి వెంకట కృష్ణారావు, కోటేశ్వరి దంపతులు దాతలుగా ముందుకు వచ్చి విద్యార్థులకు పాయసం, పలావు,కుర్మా, అరటిపళ్ళు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి, విద్యా కమిటీ చైర్మన్ అప్సర్ భాష మాట్లాడుతూ చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, తన సామాజిక వర్గానికి, సమాజానికి ఎన్నో సేవలందిస్తున్న వ్యక్తి చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు అని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు వెంకటనారాయణ, కోటేశ్వరరావు, సుజాత, శివరాం, చంద్రమోహన్, గురువయ్య, రికార్డ్ అసిస్టెంట్ బాలాజీ, రసూల్ బి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా పడి ఉన్న బోరు పంపు

## పట్టించుకోని పంచాయితీ అధికారులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 29)

ఉలవపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని పాత అంబేద్కర్ నగర్ 15వ వార్డు నందు నిరుపయోగంగా పడి ఉన్న బోరు పంప్ గత, డిసెంబర్ నుండి బోరు పనిచేయకుండా ఉంది. బోరు సామాగ్రి పక్కన పడవేయటం జరిగింది. సుమారు ఏడు నెలలు కావస్తున్నా అక్కడి ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇక్కడ సరియైన సమయానికి నీరు అందుబాటులో ఉండదు ఒకవేళ కుళాయి వచ్చినా 2 బిందెలు వస్తాయని, అక్కడ ప్రజలు ఎన్నోసార్లు అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరు పట్టించుకో లేదు. ఇక్కడ ప్రజలకు ఈబోరు ఎంతో ఉపయోగంగా ఉంటుంది .అదికూడా పనిచేయకుండా ఉంటే ఇక్కడ ప్రజలు ఏవిధంగా జీవనం చేయాలని ప్రశ్నిస్తున్నారు? దీనిని మరమత్తులు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని పంచాయితీ అధికారులను కోరుకుంటున్నారు.

# ఒలింపిక్స్‌లో క్రీడాకారులు రాణించాలి

## జెసి గోపాలకృష్ణ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)

పారిస్ వేదికగా జరుగుచున్న ఒలింపిక్స్‌లో మెరుగైన ప్రతిభ కనపరచాలని రాష్ట్రం నుంచి పాల్గొంటున్న క్రీడాకారులకు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించి సోమవారం ప్రకాశం భవనంలో సెల్ఫీపాయింట్‌ను ఆయన ఆవిష్కరించి అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ క్రీడలలో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం పొందిన రాష్ట్ర క్రీడాకారులు పివి సింధు, ఆర్ సాత్విక్ సాయిరాజు, వై జ్యోతి, డి జ్యోతికశ్రీ, బి ధీరజ్‌లకు అభినందనలు తెలిపారు. ప్రజలందరూ మన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ అండగా నిలవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి రాజరాజేశ్వరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తనయుని జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 29)

పామూరు పట్టణంలోని ఉర్దూ పాఠశాలలో ముక్కు జయసింహారెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. షేక్ హాజీ గౌస్ మాట్లాడుతూ ముక్కు జై సింహా రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని తను ఉన్నత స్థాయికి చేరాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ రహమతుల్లా, ఫోర్ మెన్ కమిటీ గౌస్ బాషా, పత్తు మస్తాన్, ఆర్ఆర్ రఫీ, మాచర్ల రెహ్మాన్, కోడిగుంపల నాయబ్, షేక్ జిలాని, డోలా శేషు, హస్లిం డివి పాలెం హజరత్, పాఠశాల యజమాన్యం పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారమే లక్ష్యం

## జిల్లా పోలీసులు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 81 ఫిర్యాదులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)

ప్రజల నుంచి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించేందుకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్) యస్‌వి శ్రీధర్ రావు, పోలీస్ అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లాలో పలు ప్రాంతాల నుండి ప్రజలు నేరుగా వచ్చి తమ ఫిర్యాదుదారులను రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. ఫిర్యాదుదారులతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి సవివరంగా అడిగి తెలుసుకుని ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వరం పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వచ్చిన ఆయా ఫిర్యాదులపై పోలీస్ అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి ఫిర్యాదుదారులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, జాబ్ మోసాలు, భూ వివాదాలు,

ఇతర సమస్యల గురించి వినతులు వచ్చాయి.

ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ కిషోర్ బాబు, ఒంగోలు తాలూకా ఇంచార్జి సీఐ షేక్ ఖాజావలి, ఐసీసీఆర్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, ప్యానల్ అడ్వకేట్ బీవీ శివరామకృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంజూరు చేయించింది తానే

## ఈ కొత్తూరు ప్రాంతంలో రెండు డివిజన్లు అంటే తనకు చాలా ఇష్టం

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జులై 29)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్, అక్కచెరువుపాడులో షుమారు 5 కోట్ల రూపాయల నిధులతో విద్యుత్ సబ్ స్టేషన్‌ను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, జనసేన నాయకులు సుజయ్ బాబు, స్థానిక కార్పొరేటర్ బత్తల మంజుల ప్రారంభించారు. నిజాలు నిర్భయంగా, ముక్కుసూటిగా మాట్లాడటం నాకు అలవాటు. అంతిమంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే నా ధ్యేయం అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. చెప్పిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తూ వస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. కొత్తూరు రెండు డివిజన్లు అంటే నాకు చాలా ఇష్టం. గత మూడు ఎన్నికల్లో ఈ ప్రాంతంలో నాకు భారీ మెజారిటీ వచ్చిందని ఎమ్మెల్యే కోటంరెడ్డి వివరించారు. కొత్తూరు ప్రాంతంలో పేద, మధ్యతరగతి ప్రజలు నివసిస్తున్నారు. ఈ ప్రాంత ప్రజల మౌళిక వసతుల కల్పనకు నిరంతరం రాజీలేని పోరాటం చేస్తానని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తల కృష్ణ, పల్నాటి మస్తాన్ నాయుడు, మన్నేపల్లి రఘు, కూకటి హరిబాబు యాదవ్, ఆషిక్ అలీ ఖాన్, ఓబుల్ రాజు, జమీర్, వెంకు రెడ్డి, దేవదాస్, శనగల దయాకర్, ఉదయ్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, వెంకయ్య, కర్ణాల రమేష్, మురళి నాయుడు, గోపాల్ నాయుడు, సుబ్బా రావు, ఖాదర్ బాషా, నాగమణి, దొరసానమ్మ, షఫీ, కరీముల్లా, అనిల్, రాము, కోటి, రియాజ్, సత్తార్, రాజశేఖర్‌రెడ్డి, గౌస్, సుధ, రాజ్ కుమార్, రాజు, శివ, సెల్వ కుమార్, షణ్ముగం, త్యాగి, రాందాస్ రెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టు పిల్లలకు 50% ఫీజు రాయితీ ఇప్పించండి

## జెసికి డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం వినతి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)

జిల్లాలో అర్హులైన జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ ఇప్పించాలని సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణను డెమొక్రటిక్ జర్నలిస్టు ఫోరం నేతల కోరారు .సోమవారం మీకోసం సమావేశ మందిరంలో జేసీను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాలైన మీడియాలలో అనేక మంది పేద జర్నలిస్టు వృత్తిలో ఉన్నారని విద్యా హక్కు చట్టాన్ని అనుసరించి ఎస్సీ ఎస్టీ బిసి వర్గాలకు చెందిన జర్నలిస్టుల పేద పిల్లలకు 15% సీట్లు కేటాయిం చాలన్నారు. పేద వర్గాలకు చెందిన జర్నలిస్టుల చిన్నారులకు కూడా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజు రాయితీ ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విన్నపానికి అనుగుణంగా ఇంటర్మీడియట్, పాఠశాల విద్యా శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చి పేద జర్నలిస్టు కుటుం బాలలోని చిన్నారుల విద్యకు తోడ్పాటును అందించాల్సిందిగా కోరారు. రాష్ట్రంలోని వివిధ స్థానిక పత్రికలు ఆర్థిక స్థోమతి లేక పిడిఎఫ్ తో న్యూస్ పత్రికలు నిర్వహిస్తున్న చిన్న పత్రికలకు అక్రిడేషన్‌తో ప్రామాణికం లేకుండా ప్రవేట్ స్కూల్లో జర్నలిస్టులు పిల్లలకు 50% రాయితీ ఇప్పించాలన్నారు. ప్రతి జర్నలిస్టు పిల్లలకు ఆరు నుంచి పదో తరగతితో పాటు ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలలో కూడా 50శాతం రాయితీని కల్పించాలన్నారు . జర్నలిస్టులు వృత్తిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లల చదువుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రైవేటు విద్యాసంస్థలను 50% రాయితీ కల్పించాలని కోరారు. స్పందించిన జెసి ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ విషయమై ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి ఉత్తర్వులు జారీ చేయాలని డీఈఓ ఆదేశించారు అదేవిధంగా జర్నలిస్టుల పిల్లల వివరాలను కూడా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం జిల్లా నాయకులు డాక్టర్ ఎన్ రవికుమార్, బొడ్డు శ్రీనివాసరావు, పి సురేంద్ర, ఉబ్బా అశోక్, ఎస్‌కే నజీర్ పాల్గొన్నారు.

# పేకాట శిబిరం పై దాడి

(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జులై 29)

మద్దిపూడి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్టీ రాజుపాలెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్‌ఐ శివ బసవరాజు సిబ్బంది కలిసి దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురుని అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుంచి రూ.17,740 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

## రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 29)

డిఆర్ఆర్ఎం ఎంసి హై స్కూల్ నందు మధ్యాహ్న భోజన సమయంలో రాష్ట్ర బాలల పరిరక్షణ హక్కుల కమీషన్ సభ్యురాలు బి పద్మావతి సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు తగిన విధంగా పౌష్టికాహారం ఆహార కొలతల ప్రకారం అందజేయాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు ఆహార పంపిణీ సమయంలో ఇద్దరు ముగ్గురు ఉపాధ్యాయులు దగ్గర ఉండి పర్యవేక్షించాలని తెలిపారు. పిల్లలకు సంబంధించిన విషయాలపై ఉపాధ్యాయులు, బాల, బాలికల తల్లిదండ్రులతో ప్రతినెల సమావేశం జరపాలని విద్యాశాఖను ఆదేశించారు. బాలలకు సంబంధించిన ఆహార విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాలల విషయంలో అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. అలాగే ఫిర్యాదులు బాక్స్ బాల, బాలికలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓపి సరస్వతి, అసిస్టెంట్ డైరెక్టర్ ఉదయ భాస్కర్, ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో అంగన్వాడి సెంటర్‌లో పనితీరు విషయమై ఒంగోలులోని కబాడీపాలెం 1, 2, ఎన్జీవో కాలనీ, ఇందిరా కాలనీ, మరాఠీ పాలెం, క్రిస్టియన్ పాలెం, వడ్డే పాలెం, మిరియాల పాలెంలో ఉన్న సెంటర్లను తనిఖీ చేశారు. బాలలకు సంబంధించిన ఆహార విషయంలో నిర్లక్ష్యం తగదని పాలు, గుడ్లు తగిన సమయంలో అందజేయాలని గర్భిణీలకు తగిన ఆహారం అందుబాటులో ఉంచాలని,వారికి తగిన సలహాలు సూచనలు అందజేయాలని ఆదేశించారు. అంగన్వాడీ సెంటర్లలో ఉన్న లోపాలను సరిదిద్దాలని సూపర్వైజర్ ఆదిలక్ష్మిని పర్యవేక్షణ పెంచాలని ఆదేశిస్తూ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఫణి రాజకుమారి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మీ ఇంటిలోని పిల్లలు అయితే ఇలానే ఆహారం అందజేస్తారా అని పద్మావతి గుడ్లు పాలు పంపిణీ విషయంలో ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించి ప్రశ్నిస్తూ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. క్రమం తప్పకుండా సమయపాలన పాటించాలని 20 రోజుల్లోపు అన్ని దిద్దుబాటు చర్యలు చేపట్టి బాలల హక్కులను పరిరక్షించాల్సిందిగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు అధికారిని ఆదేశించారు. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు పద్మావతి మాట్లాడుతూ బాలల విషయంలో పనిచేసే వారు శ్రద్ధ తీసుకొని పనిచేయాలని కోరారు. తప్పు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోబడుతుందని హెచ్చరించారు. రాష్ట్రస్థాయిలో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా బాలల సంక్షేమ కమిటీ సభ్యురాలు డి నీలిమ, వంశీలత, జిల్లా బాలల సంరక్షణ విభాగం నుంచి లీగల్ కం ప్రొబేషన్ ఆఫీసర్ బి.రత్న ప్రసాద్, సోషల్ వర్కర్ ఎన్ వీరాంజనేయులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చాలి

## వైసీపీ ఇన్చార్జి దద్దాల ప్రతీకార దాడులు ఆపాలి సంక్షేమంపై దృష్టి సారించాలి కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 29)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో హత్యలు దాడులు దౌర్జన్యాలు విధ్వంసాలు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాకముందు రాష్ట్రం ఆర్థికంగా ధ్వంసం అయిందని అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు 2019 మే 30న వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చేసరికి రాష్ట్ర ఖజానా కేవలం 100 కోట్లు మాత్రమే ఉందని అన్నారు అంతటి కష్టంలో కూడా 2019 జులై 5న పూర్తిస్థాయి బడ్జెట్ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడితే కేవలం వారం రోజుల్లోనే రాష్ట్రంలో ఇక్కడ బడ్జెట్ను ప్రవేశపెట్టామని వరుసగా ఐదేళ్లలో పేదల ఖాతాలోకి రెండు లక్షల 71 వేల కోట్ల రూపాయలు నేరుగా ప్రజల ఖాతాల్లోకి సంక్షేమ పథకాల నిధులను జమ చేశామని అన్నారు కానీ నేడు చంద్రబాబు ప్రభుత్వం మాత్రం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టకుండా మరో మూడు నెలలు ఓటాన్ అకౌంట్‌కు వెళ్తుందని అన్నారు. రాష్ట్రం మొత్తం బడ్జెట్ ఎంత రాష్ట్ర ఆదాయం ఎంత ఖర్చు ఎంత రాష్ట్రంలో ఉన్న రుణాల మొత్తం ఎంత ఏ ఏ శాఖకు ఎంత ఏ ఏ పథకాలకు ఎంత ఖర్చు అవుతుందన్న వివరాలను కూటమి ప్రభుత్వం చెప్పాలని అన్నారు. సూపర్ సిక్స్‌కు అమలు చేయాలంటే ఎంత ఖర్చు అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఇప్పటికే జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉంటే అమ్మ ఒడి పథకం జమ చేసే ఉండేవాడని అనుకుంటున్నారని అన్నారు. అమ్మ ఒడి పథకం కింద జగనన్న ప్రభుత్వం ప్రతి ఏటా 43 లక్షల మంది తల్లులకు 26,57 కోట్లు అందజేశామని అన్నారు. అలానే రైతు భరోసా జగనన్న ఉండి ఉంటే అందజేసేవాడని అన్నారు ఒక్క సంవత్సరా నికి రైతు భరోసా కింద మొత్తం అందజేసిన నగదు 34,378,16 కోట్ల రూపాయలని అన్నారు. కూటమి ప్రభుత్వం రైతు భరోసా కింద 20వేల రూపాయలు ఇస్తామన్నారు. ఖరీఫ్ వచ్చినా నేటికి ఆ పథకం పై ఊసే లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని చెప్పి ఫోటోని ప్రభుత్వం నేడు మాట్లాడడం లేదన్నారు. అలానే తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లను కొనసాగిస్తూ వారికి గౌరవ వేతనం 10000 ఇస్తామంటూ చెప్పి నేడు దానిని ఎందుకు పట్టించుకోవడం లేదంటూ ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఫీజు రియంబర్స్మెంట్ పాత పద్ధతి అంటూ వాటిని కూటమి ప్రభుత్వం కత్తిరించలని చూస్తుందని అన్నారు. రైతుల పండించే పంటకు ఉచిత ఏడాది ఎన్నికల కోడ్ కారణంగా ఉచిత బీమా ప్రీమియం చెల్లింపు వాయిదా పడిందని, వాస్తవంగా జగనన్న ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే కట్టాలి అనుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో దానిని పట్టించుకోవడం లేదంటూ ఎద్దేవా చేశారు. ఇకనైనా కూటమి నాయకులు దాడులకు స్వస్తి పలికి ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు సూపర్ సిక్స్ అమలకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ ఆహార భద్రత పై పార్లమెంటులో ప్రశ్నించిన మాగుంట

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**



దేశంలో జాతీయ ఆహార భద్రతా చట్టం క్రింద ప్రజా పంపిణీ పథకం కింద 2011 పాత జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకోవడం వలన గుర్తింపబడిన లబిదారులు పథకంలో తగ్గడం, క్రొత్త జనాభా లెక్కల అందుబాటుకు ముందే తరుగుదల నివారణ చర్యలు, ఆహార భద్రతకు ప్రభుత్వ చర్యల గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల, ఆహార మరి ప్రజాపంపిణీ శాఖ సహాయక మంత్రి, నిముబెన్ జయంతి భాయ్ బంభానియ సమాధానమిస్తూ దేశంలోని 75 శాతం వరకు గ్రామీణ జనాభాకు, 50 శాతం వరకు పట్టణ జనాభాకు అధిక సబ్సిడీపై ఆహారధాన్యాల సరఫరాను జాతీయ ఆహార భద్రతా చట్టం (నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ ఆక్ట్) ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మొత్తం జనాభాలో 2/3 మందికి కలుగజేస్తుందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 81.35 కోట్ల మంది లబ్దిదారులు వున్నారని, అందులో 80.54 మందిని మాత్రమే రాష్ట్రాలు గుర్తించాయని, ఇంకా 0.81 కోట్ల మందిని గుర్తించేదానికి ఈ పథకం కింద వీలుందని తెలిపారు. ఈ పథకం కిందకు అర్హతగల లబ్దిదారులను నిర్ణయించిన పరిమితికి లోబడి ఎప్పటికప్పుడు గుర్తించేదానికి రాష్ట్రాలకు సలహాలు ఇవ్వబడ్డాయని తెలిపారు. లబ్దిదారులు గుర్తింపుపై ఏదేని పునః పరిశీలన చేయడమనేది తదుపరి జనాభా లెక్కల ప్రకటనపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. కోవిడ్ సంక్షోభ సమయంలో ప్రజలు ఆహార భద్రతకు ప్రధాన్ మంత్రి గరీబ్ కళ్యాన్ అన్న యోజన పథకం ప్రారంభించబడి ఆహార ధాన్యాలు అందజేసిందని, దీనికి అదనంగా ఒక్కో వ్యక్తికి నెలకు 5 కేజీలు ఆహార ధాన్యాలు ప్రజా పంపిణీ పథకం కిందకు గుర్తింపబడిన లభిదారులకు ఏడాదికి రెండు లక్షల కోట్ల వ్యయంతో ఉచితంగా కేంద్రం అందజేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు.

# ఎమ్మెల్యే కందుల ఆదేశాలతో నీటి సమస్యకు పరిష్కారం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జులై 29)**
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు నగర పంచాయతీ పరిధిలోని 10వ వార్డులో పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్ చొరవతో బూత్ కన్వీనర్ జంగం కొండయ్య తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. ఎంతో కాలంగా న్యాయవాది వరికూటి నాగరాజు ఇంటి సమీపంలో సాగర్ పైపు లైను మరమ్మతులకు గురైంది. విషయాన్ని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి బూత్ కన్వీనర్ జంగం కొండయ్య తెలియజేశారు. వెంటనే ఆయన ఆదేశాలతో నగరపంచాయతీ సిబ్బందితో కలిసి మరమ్మత్తులకు గురైన పైపులను రిపేరు చేయించి నీటి సమస్యకు పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలు నీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, చొరవ చూపిన పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, బూత్ కన్వీనర్ కొండయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలి

జె సి గోపాలకృష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)
స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో ప్రజల నుంచి ఆయన ఆర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 253 అర్జీలు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఈ అర్జీలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. మురుగు కాలువలలో పూడికతీత, వరిగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేయడం వంటి చిన్న సమస్యలను కూడా ప్రజలు కలెక్టరేట్కు వచ్చి ఫిర్యాదు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు వీటి పరిష్కార తీరును పరిశీలిస్తూ ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను తరచూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సరికాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, మాధురి, వరకుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుడు ఎడ్ల మల్లయ్య ముఠాను అరెస్టు చేయండి

## జిల్లా ఏఎస్పీకి దళిత గిరిజన మహిళలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**




తాళ్లూరు మండలం చింతలపాలెంలో తరతరాలుగా సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని ఆక్రమించాలనే కుట్రతో, చేలో ఉన్న సజ్జ పంటను ధ్వంసం చేసి, కులం పేరుతో తిట్టిన వైసీపీ నాయకుడు ఎడ్ల మల్లయ్య ముఠాను అరెస్టు చేయాలని దళిత గిరిజన మహిళలు జిల్లా ఏఎస్పీకి ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌కు చింతలపాలెం గ్రామానికి చెందిన ఇట్ట రూతమ్మ, బూదాల ఏసమ్మ, వేము నాగమ్మలు వచ్చారు. గ్రీవెన్స్‌లో ఉన్న ఏఎస్పీని కలిసి ఆయనకు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. 2021లోనే గ్రామంలోని కొందరు భూములు ఉన్న రైతుల కన్ను తమ భూమి మీద పడిందని, తమను భూమి నుంచి వెళ్ళ గొట్టేందుకు తమపై దాడి చేశారన్నారు. ఈ ఘటనపై ఎస్సీ,ఎస్టీ,కేసు నమోదు చేసినప్పటి నుంచి ఆ దాడి కేసులో నిందితులు తమ భూమి వైపు రాలేదన్నారు. అయితే వైసీపీ నాయకుడు ఎడ్ల మల్లయ్యకు తమ కాజేయాలని దుర్బుద్ధి పుట్టిందన్నారు. స్థానిక వీఆర్ఓ రమణారెడ్డి సహకారంతో తాము సాగు చేసుకుంటున్న భూమిలో బోర్డు పెట్టిస్తామని, పొలం ఖాళీ చేసి వెళ్లిపోవాలని బెదిరించారన్నారు. పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని అగ్రకులాలకు చెందిన రైతులు సాగు చేసుకుంటూ ఉంటే నోరు మెదపని వీఆర్వో రమణారెడ్డి, ఎస్సీ ఎస్టీ కులాల పేదలు సాగు చేసుకుంటున్న భూమిలో బోర్డు పెడతానని బెదిరించారన్నారు. ఈనెల 22వ తేదీ ఎడ్ల మల్లయ్య ముఠా పంటను ధ్వంసం చేసిం దన్నారు. 23వ తేదీ ఎస్పైకి ఫిర్యాదు చేసామని, ఇంతవరకు పోలీస్ కేసు నమోదు చేయలేదన్నారు. స్పందించిన ఏఎస్పి దర్శి సిఐకి ఫోన్ చేసి మాట్లాడారు. విచారణ జరిపి కేసు నమోదు చేయించాలని ఏఎస్పి ఆదేశించారు. ఏఎస్పీ ని కలిసిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, ఇట్టా కోటేశ్వరరావు ఉన్నారు.

# చిన్ననాటి నుంచి దంతరక్షణపై జాగ్రత్త వహించండి

## డాక్టర్ భూషణ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 29)**




చిన్ననాటి నుండే దంత సంరక్షణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, తద్వారా దంతక్షయాన్ని తగ్గించుకోవచ్చునని ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ చింతలపాటి భూషణ్ ఎండీఎస్ అన్నారు. సోమవారం ఒంగోలు మండలం కరవది వివేకానంద విద్యా విహార్‌లో జరిగిన ఉచిత దంత వైద్య శిబిరంలో ఆయన ప్రసంగించారు విద్యార్థులు ఉదయం, రాత్రి రెండు పూటలా బ్రష్ చేయాలని, తీపి పదార్థాలు తిన్న వెంటనే నోటిలో నీటిని పుక్కిలించి ఉమ్మేయాలని ఆయన కోరారు. డాక్టర్ వరద సాహితీ మాట్లాడుతూవిద్యార్థులు దంత సంరక్షణపై అవగాహన పెంచుకోవడం ద్వారా పుచ్చు పళ్ళను నివారించుకోవచ్చన్నారు. ఆహార పదార్థాలు తిన్న వెంటనే నోటిని శుభ్రం చేసుకోవడం వలన దంత సంరక్షణ జరుగుతుందని ఆమె తెలిపారు. దంత సమస్య వచ్చిన వెంటనే తల్లిదండ్రులకు తెలిపి దంత వైద్యుని సంప్రదించాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా 150 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. వీరితోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎన్ రమాదేవి, అకాడ మిక్ డైరెక్టర్ నారాయణ, భరద్వాజ వివేక్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పాఠశాల స్థాపించిన 25 వసంతాలు వచ్చిన సందర్భంగా విద్యార్థులకు ఈ వైద్య శిబిరం నిర్వహించారు.

# విద్యార్థులతో మమేకం కావడం సంతోషంగా ఉంది

## శిక్ష సప్తహ్ కార్యక్రమంలో టీడీపీ నాయకులు



**(షణ్ముఖ వెలుగు, పొదలకూరు, జులై29)**
శిక్ష సప్తహే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మమేకం కావడం సంతోషంగా ఉందని పొదలకూరు తెదేపా నాయకులు అన్నారు. సోమవారం శుభదిన్ భోజనం కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటరీ టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు కలగట్ల సందీప్ ,పుట్టాయిగుంట ఎంపీపీ స్కూల్ లో పిల్లలకు లడ్డూలు, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి అనిశెట్టి వీరేంద్రబాబు, మహిమలూరు యశ్వంత్ స్కూల్ సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన కరేడు విద్యార్థులు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జూలై 29)**
మండల పరిధిలోని కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పన్నూరు శ్రీనివాసులు తెలియజేశారు. ఈ నెల 27, 28 తేదీలలో ఆంధ్రప్రదేశ్ జంప్ రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాలలో జరిగిన అంతర్ జిల్లాల పోటీలో ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన 8వ తరగతి చదువుతున్న తాటిపర్తి ఉపదేశ్ అండర్ 12 విభాగంలో 30 సెకన్ల స్పీడ్‌లో రెండో స్థానం, ఐదో తరగతి చదువుతున్న కొక్కిలిగడ్డ వర్షిత బాలికల విభాగంలో మూడో స్థానం సాధించి రజత, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ఓగుబోయిన శ్రీనివాసులు తెలియజేశారు. సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులను పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com